




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 19TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 62 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 19 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 62 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## వివాహిత దారుణ హత్య

- ఘటనపై పోలీసుల దర్యాప్తు

మంచిర్యాల,మే18 చెన్నూర్ మండలంలోని ఏళ్ళక్కపేట గ్రామంలో దారుణం జరిగింది. చల్ల శారద (24) అనే వివాహితను గుర్తు తెలియని దుండగులు అతి కిరాతకంగా హత్య చేశారు . సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం ఘటన స్థలాన్ని పరిశీలించి హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హత్యకు గల కారణాలపై అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. మరోవైపు శారద హత్యతో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. శారదను హత్య చేసిన దుండగులు పోలీస్ స్టేషన్ లోనే ఉన్నారని.. నిందితులను తమకు అప్పగించాలంటూ మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు చెన్నూర్ పోలీస్ స్టేషన్‌పై రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డట్లు సమాచారం. దీంతో పోలీస్ స్టేషన్ దగ్గర ఉద్రిక్త పరిస్థితి నెలకొనగా.. అధికారులు రంగంలోకి దిగి ఆందోళనకారులనుశాంతింపజేశారు.

## ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

- తమిళనాడు అనుసరిస్తున్న విధానం అనుసరణీయం
- రాష్ట్రాలకు కేంద్ర కేబినేట్ కార్యదర్శి సోమనాథన్ సూచన

హైదరాబాద్,మే18 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింపుల్ ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్ ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. సోమవారం కేంద్ర కేబినెట్ సెక్రెటరీ తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఆయా రాష్ట్రాల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రజలకు సరళతరమైన,మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రయత్నించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు

➤ మిగతా 2వ పేజిలో..

## ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

- 516 ర్యాంక్ సాధించిన హర్షిణి
- అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో ఐదువేల లోపు ర్యాంకులు
- ఇంజనీరింగ్ లో 10వేల లోపు ర్యాంకులు
- విద్యార్థులకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందన



➤ 2వ పేజిలో..

# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

- తక్షణం స్పందిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం
- మాక్ డ్రిల్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి




హైదరాబాద్,మే18 ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, హైదరాబాద్‌లోని నె÷-లకెస్ రోడ్ హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు



# కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

- ఆయనతోపాటు 20 మంది మంత్రులకు ఛాన్స్
- హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి

తిరువనంతపురం,మే18 కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. 20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత

➤ మిగతా 2వ పేజిలో..

## మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

- ఇంధనం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారం
- ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఏర్పాటు
- నార్వే పర్యటనలో ప్రధాని మోడీ కీలక ప్రకటన



న్యూఢిల్లీ,మే18 భారత్-నార్వే సంబంధాలను కొత్త స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే స్వచ్ఛ ఇంధనం, సముద్ర రంగం, ఆవిష్కరణలు, సాంకేతికతలలో సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నట్లు ప్రధాని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్‌కు మద్దతుగా నిలిచినందుకు నార్వే ప్రభుత్వానికి మోదీ ప్రత్యేకంగా ధన్యవాదాలు

➤ మిగతా 2వ పేజిలో..



## బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

- మత ఆధారిత సంక్షేమ పథకాలు రద్దు
- ఇమామ్‌లు, పూజరులకు గౌరవ వేతనం రద్దు
- అన్నపూర్ణ పథకం కింద అర్హులైన మహిళలకు 3వేల సాయం

కోల్‌కతా,మే18 సువేందు అధికారి నేతృత్వంలోని వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. సోమవారం సీఎం సువేందు అధికారి అధ్యక్షతన బెంగాల్ కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో మత ఆధారిత సంక్షేమ పథకాలను నిలిపివేయాలని మంత్రి మండలి నిర్ణయించింది. 2026, జూన్ నుంచి ఈ పథకాలు నిలిపివేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సంక్షేమ కార్యక్రమాలకు మతం రంగు పులమకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని

➤ మిగతా 2వ పేజిలో..

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

- ట్రక్కును ఢీకొన్న కంటెయినర్..పదిమంది మృతి

ముంబై,మే18 మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. పెళ్లిఒ బృందందతో వెళుతున్న ట్రక్కును కంటెయినర్ ఢీకొనడంతో పదిమంది దుర్మరణం చెందారు. ముంబై - అహ్మదాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో 10 మందికిపైగా మృతిచెందగా, మరో 25 మందికి పైగా గాయపడ్డారు. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి

➤ మిగతా 2వ పేజిలో..

## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

### ముస్లింలకు సిఎం యోగీ ఆదిత్యానాథ్ హెచ్చరిక

లక్నో,మే18 ఇకపై రోడ్లపై నమాజ్ చేయడం ఉదరదని యూపి ప్రభుత్వం హెచ్చరిం చింది. రోడ్లపై నమాజ్ చేసే ముస్లింలకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

➤ మిగతా 2వ పేజిలో..

# నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ

- కృషి చేసిన పోలీస్ అధికారులను సన్మానం
- వారి కృషి అసామాన్యమని మంత్రి అమిత్ షా కితాబు

రాయ్‌పూర్,మే18 దేశాన్ని పట్టి పీడిస్తున్న వామపక్ష తీవ్రవాదానికి ముగింపు పలికి, నక్సలిజం రహిత సమాజాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ సంకల్పమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గడ్ లోని జగదల్పూర్ లో సోమవారం నాడు తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో మావోయిస్టుల నిర్మూలనకు కృషి చేసిన పోలీస్ అధికారులను ఆయన సన్మానించారు . తెలంగాణ

➤ మిగతా 2వ పేజిలో..

# కెబిర్ పార్క్ చుట్టూ చెట్ల నరికివేతపై స్టే

## సుప్రీం ఆదేశాలతో నిలిచిపోనున్న ఫ్లై ఓవర్ నిర్మాణాలు

న్యూఢిల్లీ,మే18: కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చెట్ల నరికివేతపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఎకో సెన్సిటివ్ జోన్ లోపల చెట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నరకరాదని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టగా.. చెట్ల నరికివేతపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలైంది. సోమవారం జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ముందు ఈ పిటిషన్‌పై విచారణ జరిగింది. పర్యావరణ ప్రేమికుల తరఫున సీనియర్ కౌన్సిల్ కె. వివేక్ రెడ్డి బలమైన వాదనలు వినిపించారు. చెట్ల నరికివేత వల్ల వస్తున్న పర్యావరణ నష్టాన్ని వివరించి, ప్రభుత్వ నిర్మాణ పనులపై స్టే విధించాలని కోర్టును కోరారు. దీంతో చెట్ల నరికివేతపై స్టే ఇచ్చిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను జూలై 27కు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు స్టే ఆదేశాలతో ఎస్ఆర్‌డీపీ పనులు తాత్కాలికంగా నిలిచిపోనున్నాయి. ప్రధానంగా కేబీఆర్ జంక్షన్ పరిసరాల్లో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి భారీ ఆటంకం ఏర్పడింది.

## కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

➢ మొదటి పేజి తరువాయి

రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

➢ మొదటి పేజి తరువాయి

చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కును వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టింది. కంటైనర్ ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా దెబ్బతింది. ఘటనాస్థలిలోనే పదిమందికి పైగా మృతిచెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంతో హైవేపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, పోలీసులు వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ విషాద ఘటనతో పెళ్లి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.

## రోడ్లపై నమాజ్ చేస్తామంటే కుదరదు

➢ మొదటి పేజి తరువాయి

కీలక హెచ్చరికలు చేశారు. రోడ్లపై నమాజ్ చేయకుండా సంయమనం పాటించాలని, చట్టం అందరికీ సమానమేని అన్నారు. లఖ్‌నవూలో సోమవారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో పేర్కొన్నారు. 'రోడ్లున్నవి ప్రజల రాకపోకల కోసం. వారికి అసౌకర్యం కలిగిస్తే ఊరుకోం. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి' అని అన్నారు. 'ఉత్తర్‌ప్రదేశ్‌లోని రోడ్లపై నమాజ్‌లు చేయరా అని తరచూ కొందరు నన్ను అడుగుతుంటారు. అలాంటివి ఇక్కడుండవని చెబుతుంటాను. కావాలంటే వెళ్లి చూసుకోమంటాను. రోడ్లున్నవి ప్రజా రవాణా కోసం. ఎవరైనా రోడ్ల కూడళ్ల వద్దకు వచ్చి ట్రాఫిక్‌ను దిగ్బంధించవచ్చా? ప్రజారవాణాకు అంతరాయం కలిగించే హక్కు వారికి ఎవరిచ్చారు?. మరికొందరు అడుగుతుంటారు. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అంటారు. దానికి మా సమాధానం ఒక్కటే. మసీదుల్లో షిఫ్టుల ప్రకారం నమాజ్ చేసుకోండి. ఇంట్లో జాగా లేకుంటే దానికి తగ్గట్టుగా జనాభా ఉండేలా చూసుకోండి. జనాభాను పెంచుకోకండి. చట్టం అందరికీ సమానమే. ప్రభుత్వ నిబంధనలు కూడా చట్టంతో సమానం' అని యోగి వ్యాఖ్యానించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కూడా యోగి ఆదిత్యనాథ్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు

## శంషాబాద్‌లో తప్పిన విమాన ప్రమాదం

500 మీటర్ల ఎత్తులో విమానాన్ని ఢీకొన్న పక్షి

హైదరాబాద్,మే18 శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎయిర్ ఇండియా విమానానికి పెను ప్రమాదం తప్పింది. సోమవారం ఉదయం బెంగళూరు నుంచి శంషాబాద్‌కు ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతున్న సమయంలో విమానాన్ని పక్షి ఢీకొట్టింది. ఆ సమయంలో విమానంలో 76 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. దాదాపు 500 మీట్లర ఎత్తులో విమానాన్ని పక్షి ఢీకొన్నట్లు పైలట్ గుర్తించారు. వెంటనే ఈ ఘటనపై అధికారులకు సమాచారం అందించారు.

## ఈ-గవర్నేన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

➢ మొదటి పేజి తరువాయి

చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పాదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్ లైన్ లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియజేస్తున్నామన్నారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కేబినెట్ సెక్రెటరీ సిఎస్ కె.రామకృష్ణారావును ఈ-గవర్నెన్స్ విధానంపై అభినందించారు. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా అధ్యయనం చేసి ప్రజలకు ఎలాంటి ఆర్థికభారం, ఇతర ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ నవీన్ మిట్టల్, ముఖ్యకార్యదర్శి యోగితారాణా, షికాగోయల్, సెక్రెటరీలు రఘునందన్ రావు, ఇ.శ్రీధర్, అనితా రామచంద్రన్, హౌసింగ్ ఎం.డి వి.పి. గౌతం, సెర్ప్ సిఇఒ దివ్య, పాల్గొన్నారు.

## ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా

హైదరాబాద్,మే18 మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సోసైటీ విద్యార్థులు ఈఏపీసెట్-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్ , ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు క్వాలి÷ అయ్యారు. వీరిలో ఐదువేల లోపు ర్యాంక్ 46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు క్వాలి÷ కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు క్వాలి÷ కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల శిక్షణ అందిస్తున్నామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ మాత్రమే ఉండగా గత ఏడాది కొత్తగా పది సిఓఇలు లు, ఈ ఏడాది మరో పది సిఓఇలు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది మరింత ఎక్కువ సంఖ్యలో బీసీ గురుకుల విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులకు శిక్షణ తీసుకుని అత్యుత్తమమైన ఫలితాలు సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు.

## ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

➢ మొదటి పేజి తరువాయి




విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. ÷-రకృతి విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గో÷-డలెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్నిప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తుచేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి?కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్‌స్టలెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు. వీరితో పాటు పోలీస్,÷ర్, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశుసంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

# మరింత పటిష్టంగా భారత్-నార్వే బంధం

➢ మొదటి పేజి తరువాయి

తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అస్థిరత పెరుగుతున్న సమయంలో భారత్-యూరప్ భాగస్వామ్యం మరింత కీలకమైందని మోదీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ నిబంధనలు, శాంతి భద్రతల పరిరక్షణలో భారత్, యూరప్ కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. భారత్-ఈయూ మధ్య చారిత్రక ఒప్పందంతో భారత్, నార్వేకు అనేక ప్రయోజనాలున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్-నార్వే మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కుదిరిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇస్రో-నార్వే స్పేస్ ఏజెన్సీ మధ్య ఒప్పందం కుదిరిందని, పరిశోధనల కోసం నార్వే సహాయం తీసుకుంటామని పేర్కొన్నారు. నార్వే సంస్థలు భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ, షిప్పింగ్, బ్లూ ఎకానమీ, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని మోదీ ఆహ్వానించారు. అలాగే ఆర్కిటిక్ పరిశోధనలు, అంతరిక్ష రంగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కూడా భారత్-నార్వే కలిసి పనిచేయనున్నట్లు తెలిపారు.

## బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం

గత టీఎంసీ సర్కార్ ఇమామ్‌లు, ముఅజ్జిన్‌లు, ఆలయ పూజారులకు నెలవారీ గౌరవ వేతనాన్ని అందించిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా ఉన్న ఇమామ్‌లకు ప్రభుత్వం నెలవారీ గౌరవ వేతనాన్ని అందించింది. ఈ పథకం కింద ఆర్థికంగా బలహీన వర్గాల నుంచి వచ్చిన ఇమామ్‌లు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందజేసేవారు. అలాగే, మసీదులలో భక్తులను ప్రార్థనకు పిలిచే ముఅజ్జిన్‌లకు కూడా ఇదే విధమైన ఆర్థిక సహాయ అందించారు. ఈ రెండు పథకాలకు నిధులనూ మైనారిటీ సంక్షేమ శాఖ నుంచి ఇచ్చేవారు. పంపిణీ చేశారు. ఇమామ్‌ల మాదిరిగానే హిందూ పూజారులు లేదా పురోహితుల కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించింది. ఈ పథకం కింద ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన పురోహితులు నెలకు రూ.2 వేల గౌరవ వేతనాన్ని అందుకున్నారు. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఘోర పరాజయం పాలైంది. దీంతో బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన సువేందు అధికారి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే గత టీఎంసీ సర్కార్ అమలు చేసిన మత ఆధారిత సంక్షేమ పథకాలను సువేందు అధికారి రద్దు చేశారు. ఇకపోతే బీజేపీ ప్రభుత్వం పలు ఇతర సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై నిర్ణయం తీసుకుంది.క్యాబినెట్ భేటీలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై చర్చ జరిపి, ఆమోదం తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి 'అన్నపూర్ణ' పథకం అమలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు జూన్ 1వ తేదీ నుంచి ఉచిత ప్రయాణం కల్పిస్తారు. ఇక, ప్రభుత్వ ఉద్యోగుల కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక ఆరోగ్య రంగంలో కూడా పెద్ద మార్పులు తీసుకురానున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. పీఎం విశ్వకర్మ, పీఎమ్ ఫసల్ బీమా యోజన, పీఎం శ్రీస్కూల్స్ వంటి కేంద్ర పథకాలను కూడా పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలను ఒక్కసారిగా రద్దు చేయబోమని సీఎం సువేందు అధికారి ఈ సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం.

## నక్సల్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ



రాష్ట్రంలో నక్సలిజాన్ని సమూలంగా అణచివేసి, రాష్ట్రాన్ని నక్సల్స్ రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ పోలీస్ ఉన్నతాధికారులను సన్మానించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంను ప్రస్తావించారు. ఈ సందర్భంగా తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సివి ఆనంద్, రాష్ట్ర భద్రతా సలహాదారు,మాజీ డిజిపి బి.శివధర్ రెడ్డి, డీజీపీ ఆపరేషన్స్ (ఆక్టోపస్ / గ్రేహౌండ్స్) అనిల్ కుమార్, మల్కాజ్‌గిరి కమిషనర్ / మాజీ ఎస్ఐబీ ఐజీపీ సుమతితో పాటు ఆమె నేతృత్వంలోని ఎస్ఐబీ బృందాన్ని అమిత్ షా సత్కరించి, వారి విశేష సేవలను అభినందించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. జనవరి 2024లో ఒక అంతర్గత సమావేశంలో 31 మార్చి 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టాలని తాము కాలపరిమితిని నిర్దేశిరచుకున్నట్లు వెల్లడించారు.మేం ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు చాలామంది ప్రైవేట్ చర్చల్లో ఇది సాధ్యం కాదంటూ సందేహాలు వ్యక్తం చేశారు. కానీ మేం స్పష్టమైన ప్రణాళికతో, పక్కా వ్యూహంతో ముందుకు సాగాం. మా దంతేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ఈ రోజు బస్తర్ ప్రాంతాన్ని నక్సల్స్ రహితంగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ ఇప్పుడు నక్సలిజం మహమ్మారి నుంచి విముక్తి పొందిందని, వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటంలో ఇదొక చారిత్రాత్మక మైలురాయి అని ఆయన కొనియాడారు. 1970వ దశకం నుంచి 31 మార్చి 2026 వరకు దాదాపు మూడు తరాల పాటు దేశ ప్రజలు నక్సలిజం అనే ఒక పీడకలను చవిచూశారని అమిత్ షా ఆవేదన వ్యక్తం చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర రక్తపాతం, అభివృద్ధి నిలిచిపోవడం, యువత భవిష్యత్తు అంధకారమవ్వడం వంటి పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. నక్సలిజం నిర్మూలన పోరాటంలో దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు చెందిన జవాన్లు ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఈ విజయం సాధ్యమైందని హోం మంత్రి అన్నారు. క్సలిజం కేవలం ఒక ప్రాంతానికి పరిమితమైన సమస్య కాదని, తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌తో పాటు దేశవ్యాప్తంగా దీనిపై ఆందోళన ఉండేదన్నారు.క జీవిత కాలంలో సాధించలేమనుకున్న అసాధ్యమైన లక్ష్యాన్ని, భద్రతా దళాల సమన్వయం మరియు పట్టుదలతో సాకారం చేశామని అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, భద్రతా దళాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగాల పేరుతో మోసం

### బోర్డు తిప్పేసిని సిడి దశరథ్ కన్సల్టెన్సీ

హైదరాబాద్,మే18 మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. హాఫీజ్‌పేట్‌లో సీడీ దశరథ్ కన్‌స్టలెన్సీ బోర్డు తిప్పేసింది. విదేశాల్లో ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను ముగ్గురు నిందితులు మోసం చేశారు. ఒక్కొక్కరి నుంచి రూ.6లక్షలు చొప్పున వసూలు చేశారు. నిందితులు అర్చన, సోమశేఖర్, రాజేంద్రప్రసాద్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారికోసం పోలీసులు గాలింపు చేపట్టారు. బాధితులు ఎంతమంది ఉన్నారనే అంశంపై విచారణ కొనసాగిస్తున్నారు.

## సింగరేణి కార్మికులకు కోల్ ఇండియా సంస్థలో అమలులో ఉన్న విధానంలా అలవెన్స్‌లపై ఆదాయపన్ను రియంబర్స్ మెంటు అమలు చేసి చెల్లించాలని డిమాండ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన రామగుండం ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం అతిథిగా అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పాల్గొని మాట్లాడుతు సింగరేణి కార్మికులు ప్రకృతికి విరుద్ధంగా విధులు నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నప్పటికీ, అలవెన్స్‌లపై విధిస్తున్న ఆదాయపన్ను భారం కార్మికులపై పడుతోందని ఆయన పేర్కొన్నారు.కోల్ ఇండియా సంస్థలో కార్మికులకు అందిస్తున్న ఆదాయపన్ను రియంబర్స్ మెంట్ సదుపాయాన్ని సింగరేణి కార్మికులకు కూడా సమానంగా వర్తింపజేయాలని యాజమాన్యాన్ని కోరారు.కార్మికుల సంక్షేమం దృష్ట్యా ఈ అంశంపై సింగరేణి యాజమాన్యం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని యాదగిరి సత్తయ్య విజ్ఞప్తి చేశారు.సింగరేణి కార్మికుల శ్రమతో రాష్ట్రంలో దేశంలో వెలుగులు అందిస్తున్న కార్మికులకు సంస్థ అభివృద్ధి రాష్ట్ర ప్రగతికి కృషి చేస్తున్న కార్మికులకు అలవెన్స్ లపై ఆదాయ పన్ను పోలిండియా మాదిరిగా చెల్లించే విధంగా సానుకూలంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినారు.కల్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన ఏరియా కార్యదర్శి సాయవేణి సతీష్ నిర్వహించిన సమావేశంలో వడ్డేపల్లి కుమారస్వామి,సంగాని సాంబయ్య,మేడ రామ్మూర్తి, ఎల్లావుల కోటయ్య, రాజశేఖర్, గంగిశెట్టి నరసింహులు, తుమ్మ గట్టయ్య,చెన్న సతీష్,పుప్పాల నాగేంద్ర ప్రసాద్,వేల్పుల లక్ష్మణ్, దొంతుల కుమారస్వామి, పిట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సోమవారం రామగుండం నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పాలకుర్తి, అంతర్గం మండలాల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో జనగణన కార్యక్రమం, పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి కార్యకలాపాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే కార్యక్రమాలలో అందరూ ఐక్యంగా పాల్గొని పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్చకుల సమస్యల పరిష్కారానికి "ధర్మవాణి" ప్రారంభం




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ ఆధ్వర్యంలో అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం "ధర్మవాణి" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 2007లో ధూప దీప నైవేద్యానికి ఎంపికైన అభ్యర్థులకు ఆర్డర్ కాపీలు ఇవ్వాలని అర్చకులు కోరారు.అలాగే కమిషనర్ కార్యాలయం ద్వారా జారీ చేసిన అర్చకుల గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరు సతీష్ శర్మ ప్రారంభించారు. ప్రతి అర్చకుడు గుర్తింపు కార్డులు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాగరాజ్ సంపత్ కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఏటూరు శ్రావణ్ కుమార్ ఆచార్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాందూరి దామోదర్ చారి, రామగుండం మండల అధ్యక్షులు రుద్రపట్ల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిరునగరి హరి, కరీంనగర్ జిల్లా ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కందుల సంధ్యారాణి "ఇంధన పొదుపు" దీక్ష!!

- మోడీ మితవ్యయ దీక్షకు ప్రజా మద్దతు
- బస్సులో వెళ్ళి కలెక్టర్‌కు విజ్ఞప్తి పత్రం అందజేత



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశ ప్రధాని మోడీ దేశానికి పెద్దన్నగా మారి మితవ్యయ సూచనలు చేస్తూ, ఇంధనాన్ని పొదుపుగా వాడాలని ఇటీవల హైదరాబాద్కు వచ్చినప్పుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన సూచనలను ఒక దీక్షలాగా ప్రజలంతా పాటించాలని రామగుండం బిజెపి నేత, తెలంగాణ రాష్ట్ర ఓబిసి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం బస్సులో ప్రయాణించి జిల్లా కలెక్టర్కు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలపై విజ్ఞప్తి పత్రాన్ని అందజేసిన ఆమె, ప్రజలతో కలిసిపోతూ, మోడీ సూచనలను మనవాళ్లందరూ పాటించేలా కృషి చేయాలని సంకల్పించారు. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రతి పౌరుడు ఇంధనాన్ని పొదుపుగా వాడాలని, ఖర్చులను తగ్గించాలని ఆమె స్పష్టం చేశారు. మోడీ సూచనలు కేవలం మాటలు కాకుండా, జీవన విధానంలో మార్పు తీసుకురావాలని, ప్రతి కుటుంబం ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నించాలని ఆమె అన్నారు. గోదావరిఖని నుంచి పెద్దపల్లి వరకు బస్సులో ప్రయాణం చేస్తూ, ప్రజలతో మమేకమై, పాఠశాలల్లోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సంధ్యారాణి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే, దేశ ప్రధాని సూచనలను పాటించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆమె మాటల్లో మోడీ సూచనలు ఒక దీక్షగా మారి, ప్రతి పౌరుడు తన జీవితంలో పొదుపు ఆచరణలో పెట్టాలని, ఇంధన వినియోగాన్ని తగ్గించి దేశానికి తోడ్పడాలని స్పష్టం చేశారు. ఈ సందేశం ప్రజల్లో చైతన్యం కలిగించి, దేశ అభివృద్ధి పథంలో ఒక కొత్త దిశగా మారుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విధంగా, ప్రజా సమస్యలపై విజ్ఞప్తి పత్రం అందజేయడం, మితవ్యయ సూచనలను పాటించమని పిలుపునివ్వడం, ఇంధన పొదుపు దీక్షగా మారాలని ఆకాంక్షించడం ఒకే శక్తివంతమైన సందేశంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సులువ లక్ష్మీనారాయణమరియు మండల అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్, ఊరగొండ అపర్ణ , బోడకుంట సుభాష్, పాకాల నరసింహారెడ్డి,కోడూరి రమేష్, ఏరుకొండ తిరుపతి,కామిరే లక్ష్మణ్, గన్న శ్రీనివాస్, కొట్టే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి మహాసభల పోస్టర్ విడుదల



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 18/ అక్షరం న్యూస్ –:

తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో ఈనెల 25, 26 న జరిగే తెలంగాణ ప్రజానాట్యమండలి మహాసభల పోస్టర్ ను సోమవారం మందమర్రి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగుంట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి మహాసభలను కవులు, కళాకారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.ఏ జాతీయ కౌన్సిల్ మెంబర్ కన్నం లక్ష్మీనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్, గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి పౌల్, ఉపాధ్యక్షులు మామిడి గోపి, బొంకురి రామచందర్, సహాయ కార్యదర్శి బియ్యాల ఉపేందర్, కౌన్సిల్ సభ్యులు బబ్బెర రాజేందర్, మిట్టపల్లి మల్లేష్, పోతర్ల లింగయ్యలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి జీవన్ కుమార్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 18/ అక్షరం న్యూస్ –:

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కడారి జీవన్ కుమార్ అన్నారు సోమవారం మందమర్రి మండలంలోని శంకర్ పల్లె కె.ఆర్ గార్డెన్ లో మండల ఎస్.సి, బి.సి మైనార్టీ సెల్ కమిటీల కోసం దరఖాస్తు స్వీకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ఇన్చార్జి డిసిసి సెక్రెటరీ గాదం సుధారాణి, చెన్నూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి నయీం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు సాగర్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి జీవన్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అన్ని కమిటీలను పూర్తిస్థాయిలో వేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## కనకం వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కరీంనగర్ పాత జిల్లా పరిధిలో కనకం కుటుంబం వెల్ఫేర్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కమిటీని సోమవారం కరీంనగర్ లోని తారక్ హోటల్లో ఏకగ్రీవంగా కనకం కుటుంబ సభ్యులు ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారులుగా కనకం కనకయ్య నర్సాపూర్ న్యాయ సలహాదారులుగా కనకం వంశీ కిరణ్ చొప్పదండి అధ్యక్షులుగాకనకం సమ్మయ్య ముత్తారం ఉపాధ్యక్షులుగా కనకం తిరుపతి ముత్తారంకనకం సారయ్య గంగిపల్లి కనకం తిరుపతి తేలుకుంటప్రధాన కార్యదర్శిగాకనకం సుధాకర్ పోలంపల్లిఉప ప్రధాన కార్యదర్శులుగా కనకం శంకర్ బాబు కరీంనగర్ కనకం శ్రీనివాస్ ముత్తారం కనకం వెంకటస్వామి లక్ష్మన్న పల్లెకోశాధికారిగా కనకం శ్రీనివాస్ మొలంగూర్సహాయ కార్యదర్శులుగా కనకం అంజి పోలంపల్లి కనకం రవీందర్ గంగిపల్లి కనకం నరసయ్య పర్లపల్లి ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కనకం నాగరాజు గట్టుదుద్దెనపల్లికనకం అశోక్ పచ్చునూర్ కనకం అవినాష్ గొడిశాల ప్రెస్ మీడియా ఇన్చార్జి కనకం విద్యాసాగర్ ముత్తారం సాంస్కృతిక కార్యదర్శిలు కనకం వెంకట్ మంగలి పల్లి కనకం శంకర్ భూపతిపూర్ లతోపాటు 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.నూతన కమిటీకి కనకం కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ యొక్క కమిటీని కనకం కుటుంబం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు కనకం రమణయ్య మొలంగూర్ గారు ప్రకటించినారు.కనకం కుటుంబం సంక్షేమానికి నిబద్ధతతో పనిచేస్తామని ఎన్నికైన నూతన కమిటీ తెలియజేసినది.జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను కూడా ఎన్నుకుంటారని ఈ యొక్క కమిటీ పదవీకాలం రెండు సంవత్సరాలు ఉంటుందని వ్యవస్థాపకులు కనకం రమణయ్య గారు తెలియజేసినారు.

## ఐ.ఎం.డబ్ల్యు.ఎఫ్ మహాసభలకు బయలు దేరిన గుర్తింపు సంఘం ఏఐటియుసి అర్జీ వన్ బ్రాంచి నాయకులు




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇండియన్ మైన్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటియుసి) మహాసభలు ఒరిస్సా లోని పూరి లో మే 20ఁ21 తేది లలో జరుగుతున్న సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (గుర్తింపు సంఘం ఏఐటియుసి) ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ రంగు శ్రీను, సహాయ కార్యదర్శి కామ్రేడ్ మాదన మహేష్, బ్రాంచి కోశాధికారి కామ్రేడ్ ఎస్ వెంకట్ రెడ్డి, నాయకులు రెడ్డి వెంకట స్వామి, ఎ.వి.ఎస్ ప్రకాశ్ లు సోమవారం రామగుండం రైల్వే స్టేషన్ నుంచి పూరి కి బయలు దేరారు. ఈ మహాసభల్లో దేశంలో ఉన్న బొగ్గు పరిశ్రమల నుంచి ఏఐటియుసి ప్రతినిధులు పాల్గొంటారని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై చర్చించి పోరాట కార్యక్రమాల రూపకల్పన చేస్తారని, నూతన బొగ్గు గనుల ను వేలం పాట లేకుండా, ప్రైవేట్ కు ఇవ్వకుండా ప్రభుత్వ రంగ సంస్థల కు కేటాయించే విధంగా తగు నిర్ణయాలు చేసే అవకాశం ఉందని అర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను పేర్కొన్నారు. మహాసభల కు వెళుతున్న నాయకులకు అర్జీ వన్ బ్రాంచి కమిటీ పక్షాన ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

## లింగాపూర్ వద్ద స్మశాన వాటికను సౌకర్యాలతో మెరుగుపరచండి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

28 29 డివిజన్లకు సంబంధించిన లింగాపూర్ విలేజ్ రామగుండం హౌసింగ్ బోర్డ్, రామగుండం ప్రజలకు అవసరమైన గోదావరి ఒడ్డున గల స్మశాన వాటికను సౌకర్యాలతో మెరుగుపరచాలని 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజని రవి రామగుండం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. స్నాన ఘట్టాలు వైకుంఠ దామం నిర్మించాలని కోరారు. మారుమూల గ్రామమైన ఈ ప్రాంతానికి మరిన్ని సౌకర్యాలు కలిగించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సిర్స గ్రామ కమిటీ ఎన్నిక



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 18/ అక్షరం న్యూస్ -:

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య దిశ నిర్దేశం మేరకు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ల సూచన మేరకు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నేరువట్ల రాజలింగు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు అసంపల్లి శ్రీనివాస్ పర్యవేక్షణలో కోటపల్లి,మండలంలోని సిర్స గ్రామంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. గౌరవ అధ్యక్షులుగా కొండగుర్ల రాజ్ కుమార్, అధ్యక్షులుగాజిల్లపల్లి సుగుణాకర్, ఉపాధ్యక్షులుగాతొర్రెం సంతోష్, ఆర్, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగాకొూరి తిరుపతి, సంయుక్త కార్యదర్శిగాజిల్లపల్లి శ్రావణ్ కుమార్ కోశాధికారిగాపొడగంటి రాకేష్, ప్రచార కార్యదర్శిగాచెన్నం వెంకటేష్ తదితరులను ఎన్నుకున్నారు. వీరికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అసంపల్లి శ్రీనివాస్ కండువాలు కప్పి అభినందించారు.

## కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తుంది ఐఎన్టీయూసీ

- గుర్తింపు సంఘంతో కార్మికులు నష్ట పోయారు.
- త్వరలోనే మెడికల్ బోర్డు ఏర్పాటు.
- ఐఎన్టీయూసీ క్రమశిక్షణ కమిటీ సంఘం చైర్మన్ కాంపల్లి సమ్మయ్య.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 18/ అక్షరం న్యూస్ -:

కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుంది ఐఎన్టీయూసీ మాత్రమేనని ఐఎన్టీయూసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపల్లి సమ్మయ్య అన్నారు. సోమవారం మందమర్రి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందమర్రి ఏరియా ఐ ఎన్ టి సి అధ్యక్షులు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ కార్యదర్శి రాం శెట్టి నరేందర్ లతో కలిసి ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘంగా గెలిచిన ఏఐటియూసి రెండు సంవత్సరాల కాలంలో కార్మికులకు చేసింది ఏమీ లేదని ఆయన మండిపడ్డారు. కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ ప్రసాద్ నేతృత్వంలో నిరంతరం ప్రభుత్వం మరియు సింగరేణి అధికారులతో సంప్రదింపులు జరుపుతూ కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గతంలో జరిగిన మెడికల్ అన్ ఫిట్ అవకతవకల మూలంగా ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకుంటుందని అందుకే మెడికల్ బోర్డు లేట్ అయిందని వారు తెలిపారు. ఇటీవల సీ అండ్ ఎం డి నీ కలిసి కార్మికులు, కార్మిక కుటుంబాలు నష్టపోతున్నాయని వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. మెడికల్ బోర్డు విషయంలో గుర్తింపు సంఘం కార్మికులని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన సి అండ్ ఎండి త్వరలోనే మెడికల్ బోర్డు కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారని వారన్నారు. ఈసమావేశంలో ఐ. ఎన్.టి.యూ.సి సీనియర్ నాయకులు పానుగంటి వెంకటస్వామి, రాపర్తి శ్రీనివాస్, చంద్రశేఖర్, బిక్షపతి, ఆంజనేయులు, సమ్మయ్య, తిరుపతి, రాములు, సాంబయ్య, మేడ బాబు, ముస్తఫా, శివకృష్ణ, రాజ్ కుమార్, మహేందర్, రాజ్ కుమార్, సతీష్ పాండే, రాజేంద్రప్రసాద్, హరీష్ బాబు, దేవేందర్ రెడ్డి, వంశీ, శ్రీనివాసులు బాలకృష్ణ లు పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్య సాధనే ధ్యేయంగా ఉద్యోగులు పునరంకితం కావాలి

- ప్రారంభమైన మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు.
- మందమర్రి ఏరియా జి.ఎం ఎన్. రాధాకృష్ణ

మంచిర్యాల జిల్లా/



మందమర్రి/ మే 18/ అక్షరం న్యూస్ -:

ఉత్పత్తి లక్ష్యాల సాధన ధ్యేయంగా ఉద్యోగులు పునరంకితం అవ్వాలని మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ అన్నారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు, సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్ష సమావేశాలలో భాగంగా సోమవారం మందమర్రి ఏరియా పరిధిలోని రామకృష్ణాపూర్ సీహెచ్పీ, ఏరియా వర్క్షాప్ ఏరియా స్టోర్స్‌లలో మొదటి షిఫ్ట్ ఉద్యోగులతో ప్రత్యేక మల్టీ డిపార్ట్మెంటల్ సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మార్గదర్శకత్వంలో అధికారులు హాజరై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశాలలో కంపెనీ నిర్దేశించుకున్న ఉత్పత్తి మరియు ఉత్పాదకత లక్ష్యాల సాధనపై సుదీర్ఘంగా చర్చించారు. భూగర్భ (అండర్‌గ్రౌండ్) మరియు ఓపెన్ కాస్ట్ గనులలో అత్యాధునిక యంత్రాల సరైన వినియోగం, ఉత్పాదకత పెంపుదల, సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు ఆర్థిక (ఫైనాన్స్) సంబంధిత విషయాలను అధికారులు కార్మికులకు విపులంగా వివరించారు.



అదేవిధంగా కంపెనీ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే సవాళ్లు మరియు వాటిని అధిగమించి నిర్దేశిత లక్ష్యాలను ఎలా చేరుకోవాలో చర్చించారు. గని ఉద్యోగులు యాజమాన్యం సూచించిన సలహాలు, సూచనలను నిరంతరం పాటించడం ద్వారా ఉత్పత్తి, ఉత్పాదకతను మరింత పెంచవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులందరూ పూర్తి నిబద్ధతతో, క్రమశిక్షణతో తమకు కేటాయించిన విధులను సకాలంలో నిర్వర్తించడం మరియు పనితనాన్ని మెరుగుపరుచుకోవడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు ఇప్పకాయల లింగయ్య, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి జ, ఆర్.వి.ఎస్.ఆర్.కే ప్రసాద్ (ఏజీఎం - ఎఫ్అండ్ఏ), సిహెచ్. అశోక్ (డీజీఎం పర్సనల్), కె. కిరణ్ కుమార్ (డీజీఎం - ఐఈడీ, రవి ఐటీ డిప్యూటీ మేనేజర్, ప్రదీప్ క్వాలిటీ ఇంచార్జ్, చంద్రమౌళి ఎస్.ఈ - ఈ అండ్ ఎం, ఐఈడీ మేనేజ్మెంట్ ట్రైనీ శ్యామ్ మరియు సీహెచ్పీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏరియా వర్క్షాప్ మరియు ఏరియా స్టోర్స్ సమావేశం: ఈ సమీక్షలో ఎస్.ఓ టు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు బానయ్య, ఇంచార్జ్ డీజీఎం ఈ అండ్ ఎం ధూప్ సింగ్, ఏరియా స్టోర్ ఇంచార్జ్ సురేష్ కార్మికులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి....

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- మహిళా సంఘాల బ్యాంక్ లింకేజీ లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలి..
- మధిర ప్రాంత అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరం న్యూస్)

మధిర నియోజకవర్గ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.మధిర నియోజకవర్గ ప్రాంతంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శాఖల వారీగా పనుల వివరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి మధిర నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలంలో సాచ్యురేషన్ మోడ్‌లో లబ్ధిదారులకు మంజూరైన దళిత బంధు యూనిట్లు గ్రౌండింగ్ పూర్తి చేసినవి, వాటిలో సిక్ యూనిట్లు, విజయవంతంగా నడుస్తున్న యూనిట్లు, డైవర్ట్ అయిన యూనిట్లపై పూర్తి స్థాయి నివేదికలను సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు.జమలాపురం పర్యాటక అభివృద్ధికి 5 కోట్లు మంజూరై టెండర్లు, ఒప్పందాలు పూర్తయ్యాయని, ఆగస్టు 31 నాటికి సరస్సు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.మహిళా సాధికారతలో భాగంగా బ్యాంక్ లింకేజీ లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని, ప్రతి నెల కొత్త రుణాలకు అర్హత పొందే సంఘాల అంచనాలు సిద్ధం చేసి నెలవారీ లక్ష్యాలను నిర్ణయించాలని సూచించారు. ఆర్పీలు స్వయం సహాయక సంఘాలతో నిరంతరం సమన్వయం చేస్తూ రుణాల వినియోగం సక్రమంగా జరిగేలా చూడాలని తెలిపారు.చింతకాని మండలంలోని రామకృష్ణాపురం కాలనీలో టి-ఫైబర్ నెట్‌వర్క్ పైలట్ ప్రాజెక్టును ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని, మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు, సిగ్నల్ బూస్టర్ల అవసరాన్ని పరిశీలించాలని సూచించారు. మధిరలో ఐటీ హబ్ ఏర్పాటు కోసం నిధుల అంచనాలు, భూకేటాయింపు ప్రతిపాదనలు సమర్పించామని, అవసరమైన ఫాలోఅప్ చేసి త్వరగా నిధులు మంజూరు జరిగేలా చూడాలని ఆదేశించారు.టీజీఐఐసీ పరిధిలో 84.17 ఎకరాల్లో చిన్న తరహా పరిశ్రమల కోసం అభివృద్ధి చేస్తున్న 264 ప్లాట్ల పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ పరిధిలో యూజీడీ పైప్‌లైన్లు, ఇతర అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఎస్టీపీ కోసం అవసరమైన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జోన్ వారీగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. వైరా నది ఇరువైపుల రక్షణ గోడ నిర్మాణంపై పూర్తి నివేదిక సమర్పించాలని, బోనకల్, ఎర్రుపాలెం, మధిర సమగ్ర మండల కార్యాలయ సముదాయాల నిర్మాణాన్ని సరైన ప్రణాళికతో చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ హాళ్లు, సమావేశ మందిరాలు, రికార్డు గదులు సమర్ధ వంతంగా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. వైరా రిజర్వాయర్ పర్యాటక అభివృద్ధికి 14 కోట్ల ప్రతిపాదనలు పంపగా 5 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అభివృద్ధి పనుల డిజైన్లను 15 రోజుల్లో ఖరారు చేయాలని సూచించారు. మధిరలో వృద్ధాశ్రమం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలపగా, అన్ని మౌళిక వసతులతో ఏర్పాటు చేయాలని,త్రాగునీరు, మరుగు దొడ్లు, వంటగది వంటి సదుపాయాలతో వృద్ధాశ్రమం ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.తల్లాడలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు కోసం 10 ఎకరాల భూమి అవసరమని, జిల్లాలో అదనంగా లక్ష మెట్రిక్ టన్నుల గోదాం సామర్థ్యాన్ని సృష్టించే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వెంకటాపురం గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి మున్సిపాలిటీలో యూజీడీ, వరదనీటి నిర్వహణ ప్రాజెక్టు, వీధి వ్యాపారుల పునరావాస ప్రాజెక్టు, రిటైనింగ్ వాల్ వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాస్,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






### ఉపాదామే కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు

## పంపిణీ చేసిన..వైరా ఎంపీడీవో సక్రియ

- సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18 వైరా ( అక్షరం న్యూస్)

వైరా మండల పరిధిలోని (కెజి) సిరిపురం గ్రామంలో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ లతీఫ్ ఏర్పాటుచేసిన మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమానికి వైరా ఎంపీడీవో సక్రియ , సూపరిండెంట్ వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉపాధి హామీ కూలీలకు పంపిణీ చేశారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వేసవి ఎండల్లో బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు పాటించి,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగశేషి రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణారావు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# ఫిట్ ఆక్టివిటీలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

- ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా అశ్వారావుపేటలో 2కె రన్ నిర్వహణ..
- యువత క్రీడల్లో రాణించాలి .
- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18( అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీలో ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన ఫిట్ ఆక్టివిటీ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలు, యువత, విద్యార్థులు, మున్సిపల్ అధికారులు, క్రీడాకారులతో కలిసి 2ఖ రన్‌లో పాల్గొన్నారు. పట్టణ ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ రన్ కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కలిగించింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో యువత, మహిళలు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు కార్యక్రమ స్థలానికి చేరుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జెండా ఊపి 2ఖ రన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా యువతతో కలిసి పరుగెత్తి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఎమ్మెల్యేతో కలిసి అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా రన్నింగ్‌లో పాల్గొనడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు కేటాయిస్తున్నారని, శారీరక దృఢత్వం కోసం ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం, నడక, క్రీడలకు సమయం కేటాయించాలని సూచించారు. యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకే ప్రభుత్వం ఫిట్ ఆక్టివిటీ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఈనెల 23వ తేదీ వరకు ఐదు రోజుల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమాల్లో ప్రతి గ్రామం, ప్రతి వార్డులో ప్రజాప్రతినిధులు, అధికారులు చురుకుగా పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా మైదానాలను శుభ్రపరచి యువతకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట క్రీడా పరికరాలు, వాలీబాల్ కోర్టులు, కబడ్డీ మైదానాలు, పరుగుపందెం ట్రాక్‌లు వంటి సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మన అశ్వారావుపేట నియోజకవర్గంలో క్రీడల్లో ప్రతిభ కలిగిన యువత ఎంతో మంది ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సరైన శిక్షణ, ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా యువత రాణించే అవకాశం ఉందన్నారు. క్రీడలు కేవలం ఆరోగ్యానికే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువవుతోందని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో అశ్వారావుపేట నియోజకవర్గం రాష్ట్రంలో ఏడవ స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. దీనికి కృషి చేస్తున్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల వైపు మక్కువ పెంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని చెప్పారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు క్రీడలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, మండల అధ్యక్షుడు సున్నంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, వెలుపుల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర జరిగిన గొడవకు సంబంధించి బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు, నోటీసులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -17(అక్షరం న్యూస్ )

గత సంవత్సరం మే 26 2025 న సిరిసిల్లా ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో రేవంత్ రెడ్డి ఫోటో పెడతామని కాంగ్రెస్ నాయకులు వచ్చి అక్కడ హంగామా చేస్తే అడ్డుకోబోయిన బీఆర్ఎస్ నాయకులపై దాడికి యత్నించినప్పుడు లాఠీఛార్జి చేసిన పోలీసులు... తిరిగి నియోజకవర్గంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు దీనిలో భాగంగా . ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకుడు శీలం స్వామిపై కూడా కేస్ నమోదు కాగా సోమవారం సిరిసిల్ల టౌన్ ఎస్సై శంకర్ నాయక్ సిరిసిల్ల స్టేషన్ లో నోటీస్ అందచేసారు ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటోల ఏర్పాటు వివాదం చట్టపరమైనది కాదు. ఇది కేవలం రాజకీయపరమైన అంశం. శాసనసభ్యుల క్యాంపు కార్యాలయాలు వ్యక్తిగత లేదా పార్టీ కార్యాలయాల కిందకు వస్తాయి తప్ప ప్రభుత్వ కార్యాలయాలు కావన్నారు. కావాలని తప్పుడు కేసులు పెడితే భయపడేది లేదన్నారు ..

## దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ సత్వర స్పందన

- ఇద్దరికి తక్షణమే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేత
- కృతజ్ఞతలు తెలియజేసిన దివ్యాంగులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -17(అక్షరం న్యూస్ )

ఇద్దరు దివ్యాంగుల ఇబ్బందులను చూసి చలించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సత్వరం స్పందించారు. వారి సమస్యకు పరిష్కారం చూపారు.

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్, ముస్తాబాద్ మండలం గూడెం కొమిరే పరశురాములు అనే దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి పని నిమిత్తం వచ్చారు. వారిని చూసిన జిల్లా కలెక్టర్ ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు.తాము పనులపై బయటికి వెళ్లేందుకు, పనులు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారి ఇద్దరికి వెంటనే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళు , హెల్మెట్ జిల్లా కలెక్టర్ అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సులో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం...

- జిల్లా మైనార్టీ సంక్షేమ
- శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరం న్యూస్)

మైనారిటీ మహిళలకు అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సులో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీ మహిళలకు అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సులో ఉచిత శిక్షణ అందించనున్నట్లు, ఖమ్మం జిల్లాకు చెందిన ముస్లిం, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ మైనారిటీ మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలల వ్యవధి గల ఈ కోర్సుకు ఇంటర్, అంతకంటే పై చదువులు పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులని పేర్కొన్నారు.దరఖాస్తుదారులు ఇన్‌కమ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు (10వ తరగతి, ఇంటర్), రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాలని తెలిపారు.అర్హత , ఆసక్తి గల అభ్యర్థులు బల్లెపల్లి లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన ఉన్న విన్సేల్ ఎడ్యుకేషనల్ సొసైటీ లో గాని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని రెండవ అంతస్తు, గది నం. ఎా-29 లో గల జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు.ఇతర వివరాలకు 9704003002 నంబర్ లో సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వర్షాకాలానికి ముందే అంజయ్య నగర్ స్మశాన వాటిక పనులు పూర్తి చేయాలి

- అధికారులను కోరిన ఆంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి అక్షరం న్యూస్ ప్రతినిధి మే18: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ స్మశాన వాటిక పునరుద్ధరణ పనులను అత్యవసరంగా చేపట్టాలని కోరుతూ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ సిఎంసి కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిఎంసి అడిషనల్ కమిషనర్ గీతా రాధిక ని కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం స్మశాన వాటికలో ప్రజలు కర్మకాండలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆయన వివరించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన అడిషనల్ కమిషనర్ గీతా రాధిక టెండర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి పనులు త్వరలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంజయ్య నగర్ కాలనీ అధ్యక్షులు నరసింహ సాగర్, జి రవి సాగర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మే 18 నుంచి 23 వరకు పర్యాటక వారోత్సవాలు... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యాటక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18( అక్షరం న్యూస్)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాలను జిల్లాలో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోనీ తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పర్యాటక వారోత్సవాల పోస్టర్‌లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మే 20న ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ నిర్వహించనున్నట్లు, మే 21న జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై యూట్యూబ్ వీడియో ప్రెజెంటేషన్ చేసిన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టూరిజం సర్టిఫికెట్ ప్రధానం చేయబడు తుందని, మే 22న నేలకొండపల్లి బుద్ధ స్థూపం వద్ద స్వచ్ఛత/పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి సునీల్ రెడ్డి, తెలంగాణ టూరిజం అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, టూరిజం ఉద్యోగి చంద్రశేఖర్ ఆజాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ తహసీల్దార్ ఎస్సై లకు వినతిపత్రం అందజేసిన బోనకల్ చింతకాని మెడికల్ అసోసియేషన్ సభ్యులు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18( అక్షరం న్యూస్)

ఈనెల 20 న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ నిర్వహిస్తున్న సందర్భంగా బోనకల్ తహసీల్దార్ ,ఎస్సైలకు బోనకల్ మండలమెడికల్ షాపుల యజమానులు వినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇ-ఫార్మసీల అక్రమ నిర్వహణ మరియు 28.08.2018 నాటి +ూ= 817(జు) నోటిఫికేషన్ ఉపసంహరణ,పెద్ద కార్పొరేట్ల ద్వారా దోపిడీ ధరల నిర్ణయంఅక్రమ ఈ-ఫార్మసీల అనియంత్రిత పెరుగుదల మరియు పెద్ద కార్పొరేట్ సంస్థల దోపిడీ ధరల విధానం, స్థిరపడిన ఔషధ పంపిణీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ పరిణామాలు చిన్న మరియు మధ్య తరహా కెమిస్ట్‌ల మనుగడకే కాకుండా, ప్రజారోగ్యానికి కూడా తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తున్నాయన్నారు.ఇదే విషయం పై ఈనెల 20 న దేశ వ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ షాపు ల అధ్యక్షులు గమిడి సైదులు శ్రీ సాయి మెడికల్ స్టోర్స్ రావినూతల, ట్రెజరర్ సుగ్గల వెంకట వీర బ్రహ్మంజనేయులు లక్ష్మీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్ బోనకల్, బోనకల్ మండల యూనిట్ సభ్యులు గమిడి కొండలు శ్రీ వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్ రావినూతల, వెంకటేశ్వర రావు శ్రీ వెంకట సాయి మెడికల్ స్టోర్స్ జానకీపురం, షేక్ ఖాసీం సుల్తాన్ మెడికల్ స్టోర్స్ బోనకల్ తదితరులు పాల్గొన్నారు.



# రఘునాథపల్లి మండల కేంద్రంలో2కె రన్




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 18: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోనిఖిలాషాపూర్ క్రాస్ రోడ్డు నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సోమవారం 2కె మారథాన్ రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్, సర్పంచ్ లు బొల్లం ఉమారాణి, పోకల శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి ఈర్యనాయక్, కారోబార్లు హజ్మత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



సూర్యాపేట మే 18 (అక్షరం న్యూస్)

సూర్యాపేట : చైతన్య సారస్వత పరిషత్ శ్రీ శ్రీ అంతర్జాతీయ కళావేదిక ఆధ్వర్యంలో జూన్ 6,7 తేదీలలో రాజమహేంద్రవరం లోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రాంగణంలోశ్రీ శ్రీ కళా వేదిక సిఇవో కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ప్రణాళిక అధికారి డాక్టర్ టి, పార్థసారథి శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం పర్యవేక్షణ లో జరుగు 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల పోస్టర్ ను సూర్యాపేట జిల్లా కేంద్రం లోని సుధా బ్యాంకు ఆడిటోరియం లో మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్, సూర్యాపేట జిల్లా శ్రీ శ్రీ కళావేదిక కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఏడో ప్రపంచ సాహిత్య మహాసభలకు అధిక సంఖ్యలో సాహితీ ప్రియులు, కవులు, కళాకారులు, హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమం లో శ్రీ శ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షులు పోతుగంటి వీరాచారి, ప్రధాన కార్యదర్శి జార్జి మాడుగుల, మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ, ఉపాధ్యక్షురాలు వనం మంజు భార్గవి మరియు రొంపికుంట్ల యాదగిరి చారి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ తహసీల్దార్ కు వినతిపత్రం ఒదజేసిన తల్లాడ మెడికల్ అసోసియేషన్ సభ్యులు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18 తల్లాడ (అక్షరం న్యూస్)

ఈనెల 20 న దేశవ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్ నిర్వహిస్తున్న సందర్భంగా

తల్లాడ తహసీల్దార్ టి కర్ణాకర్ రెడ్డి మండల మెడికల్ షాపుల యజమానులు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇ-ఫార్మసీల అక్రమ నిర్వహణ మరియు 28.08.2018 నాటి +ూ= 817(జు) నోటిఫికేషన్ ఉపసంహరణ,

పెద్ద కార్పొరేట్ల ద్వారా దోపిడీ ధరల నిర్ణయంఅక్రమ ఈ-ఫార్మసీల అనియంత్రిత పెరుగుదల మరియు పెద్ద కార్పొరేట్ సంస్థల దోపిడీ ధరల విధానం, స్థిరపడిన ఔషధ పంపిణీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పరిణామాలు చిన్న మరియు మధ్య తరహా కెమిస్ట్ల మనుగడకే కాకుండా, ప్రజారోగ్యానికి కూడా తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తున్నాయన్నారు.ఇదే విషయం పై ఈనెల 20 న దేశ వ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో తల్లాడ మండల మెడికల్ స్టోర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్

- డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి...
- వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18 తల్లాడ (అక్షరం న్యూస్)

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని తల్లాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాపా సుధాకర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలపై అదనంగా మూడు రూపాయలు పెంచడం అత్యంత దుర్మార్గానికి నిదర్శనమన్నారు. ఈ ధరల పెంపును కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.ఇప్పటికే ద్రవ్యోల్బణంతో అల్లాడుతున్న సామాన్యుడిపై కేంద్ర ప్రభుత్వం మరోసారి ధరల భారాన్ని మోపింది. డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి, నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయి.అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పెరిగిన ధరల వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని, నిరుపేద కుటుంబాలు బ్రతికే పరిస్థితి లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, ఇలా ధరలు పెంచుకుంటూ పోతే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ స్పష్టం చేశారు.

# మండేల గూడెంలో బొడ్రాయికి జలాభిషేకం





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 18: మండలంలోని మండేలగూడెంలో అయిదు రోజుల పాటు జరిగే దుర్గమ్మ పండుగ తొమ్మిదివార్షికోత్సవ వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి. వేడుకలలో భాగంగా మొదటి రోజు బొడ్రాయికి మహిళలు బిందెలతో నీళ్లు తీసుకొచ్చి జలాభిషేకం చేశారు. రెండవ రోజయిన మంగళవారం ఎల్లమ్మ పండుగ, మూడవ రోజైనా బుధవారం పోచమ్మ, పెద్దమ్మ బోనాలు, నాలుగవ రోజయిన గురువారం కనకదుర్గమ్మ బోనాలు ఉంటాయని, అయిదవ రోజైనా శుక్రవారం విందు భోజనాలతో దుర్గమ్మ పండుగ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు ముగుస్తాయని దుర్గమ్మ దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ఉత్తేపు సత్యనారయణ. గాదె సుదర్శనం, సర్పంచ్ ద్యాగల రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గమ్మ పండుగ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో అంగరంగ వైభవంగా జరుపుకోవాలని కోరారు.

# ప్రపంచాన్ని కుదిపేస్తున్న "సూపర్ ఎల్‌నినో"

- భారత్‌కు కరువు హెచ్చరికలు..
- తెలుగు రాష్ట్రాలకు వరదల ముప్పు..
- రైతాంగానికి ముందస్తు అప్రమత్తత అవసరం..




సూర్యాపేట మే 18 (అక్షరం న్యూస్)

ప్రకృతి ఒక్కసారి కోపగిస్తే ప్రపంచం మొత్తం వణికిపోతుందనే మాట మళ్లీ నిజమవుతోంది. ప్రపంచ వాతావరణ వ్యవస్థను ప్రభావితం చేసే "సూపర్ ఎల్‌నినో" మళ్లీ భూమిపై తన ప్రభావాన్ని చూపబోతుందన్న హెచ్చరికలు శాస్త్రవేత్తలను, ప్రభుత్వాలను, ముఖ్యంగా రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

భూమధ్యరేఖ వెంబడి దక్షిణ అమెరికా ఖండంలోని పెరూ, ఈక్వెడార్ దేశాల సమీప పసిఫిక్ మహాసముద్ర జలాలు అసాధారణంగా వేడెక్కే పరిస్థితిని "ఎల్‌నినో"గా పిలుస్తారు. సాధారణంగా సముద్ర గాలులు తూర్పు నుంచి పశ్చిమ దిశగా వీచినా, ఎల్‌నినో సమయంలో అవి దిశ మార్చుకుని పశ్చిమం బదులుగా తూర్పు వైపు కదలడం ప్రారంభిస్తాయి. ఈ చిన్న మార్పే ప్రపంచ వాతావరణ సమతౌల్యాన్ని దెబ్బతీస్తుంది.దీని ప్రభావంతో కొన్ని దేశాలు వరదలతో మునిగిపోతే, మరికొన్ని దేశాలు కరువు కాటకంతో విలవిల్లాడే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రకృతి తన శక్తిని చూపించినప్పుడు ఆధునిక సాంకేతికత కూడా చేతులెత్తేసే పరిస్థితి ఎలా ఉంటుందో గతంలో ప్రపంచం చూసింది.1997 మరియు 2015 సంవత్సరాల్లో సంభవించిన తీవ్రమైన ఎల్‌నినో పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా భారీ నష్టాలకు కారణమయ్యాయి. భారతదేశంలో పంటలు దెబ్బతిని, వర్షాభావం నెలకొని, అనేక రాష్ట్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ అలాంటి పరిస్థితులు ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.భారత వాతావరణ శాఖ (×మీణ) అంచనాల ప్రకారం ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కురిసే రుతుపవన వర్షపాతం దీర్ఘకాలిక సగటు కంటే చాలా తక్కువగా ఉండే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా సాధారణ వర్షపాతం 88 శాతం లేదా అంతకంటే తక్కువకు పరిమితం కావచ్చని అంచనా వేస్తున్నారు.దీంతో దేశంలోని పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఉత్తర మరియు మధ్య భారత రాష్ట్రాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం, పశువులకు మేత దొరకకపోవడం వంటి సమస్యలు ఉధృతం కావచ్చని వ్యవసాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే మరోవైపు తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు తీర ప్రాంతాల్లో మాత్రం విపరీతమైన అతివృష్టి నమోదయ్యే అవకాశముందని వాతావరణ విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా తీరప్రాంత నగరాలు భారీ వర్షాలు, వరదల ముప్పును ఎదుర్కొనే పరిస్థితి రావచ్చని హెచ్చరిస్తున్నారు. చెన్నై నగరానికి మరోసారి ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.జూన్ నెలలో సకాలంలో వర్షాలు పడకపోతే రైతులు విత్తనాలు వేయడంలో ఆలస్యం చేయాల్సి వస్తుంది. దీని ప్రభావం నేరుగా దిగుబడులపై పడుతుంది. ఖర్చులు పెరిగి ఆదాయం తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.ఈ పరిస్థితుల్లో రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి వంటి పంటలకు బదులుగా తక్కువ నీటితో పెరిగే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా కంది, జొన్న, పచ్చ జొన్న, సజ్జ, కొర్ర వంటి పంటలు ఈ పరిస్థితుల్లో రైతులకు కొంత భరోసా కల్పించే అవకాశముందని చెబుతున్నారు.ఎల్‌నినోకు పూర్తి వ్యతిరేక పరిస్థితిని "లా నినా" అంటారు. లా నినా సమయంలో సముద్ర జలాలు చల్లబడటంతో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయి. కానీ ప్రస్తుతం శాస్త్రవేత్తల దృష్టి మొత్తం "సూపర్ ఎల్‌నినో" ప్రభావంపైనే నిలిచింది.ప్రపంచ వాతావరణ మార్పులు రోజురోజుకూ తీవ్రమవుతున్న ఈ సమయంలో ప్రకృతిని కాపాడుకోవడం, నీటి వనరులను సంరక్షించడం, పర్యావరణ సమతౌల్యాన్ని నిలబెట్టడం అత్యవసరంగా మారింది. లేకపోతే రానున్న రోజుల్లో కరువు, వరదలు, తుఫాన్లు మానవ జీవితానికే సవాల్‌గా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మామిడి శంకర్. సీనియర్ జర్నలిస్ట్..

# రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు లు దుర్మరణం



- కోమల్లలో నెలకొన్న విషాద ఛాయలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 18: రోడ్డు ప్రమాద రూపంలో తండ్రి కొడుకులను మృత్యువు కబలించిన సంఘటన వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కోమల్ల- గోవర్ధనగిరి మధ్య సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం..మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన తండ్రి, కొడుకులు హ లావత్ బాలాజీ (46), హ లావత్ నరేష్ (23) గోవర్ధనగిరి గ్రామ శివారులో ఉన్న వారి వ్యవసాయ క్షేత్రంలోని పత్తి కట్టెను తొలగించడానికి టీవిఎస్ మోపెడు ద్విచక్ర వాహనంపై కోమల్ల నుండి గోవర్ధనగిరి వైపు వెళ్తున్న క్రమంలో జనగామ నుండి కుర్చపల్లికి 'డెమో ' నిర్వహించడానికి న్యూ హాల్యాండ్ షో రూం నుండి వెళ్తున్న ట్రాక్టర్ ద్వి చక్ర వాహనం వెనుక భాగంను ఢీ-కొంది. ఘటనలో ద్విచక్ర వాహనం నడుపుతున్న హ లావత్ బాలాజీ అక్కడిక్కడే మృతి చెందిగా, తీవ్రంగా గాయపడిన నరేష్ ను చికిత్స నిమిత్తం వరంగల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాలాజీ తనకున్న రెండు ఎకరాల వ్యవసాయ భూమితో పాటు మరో రెండు ఎకరాలను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ గ్రామంలో అందరితో కలివిడిగా ఉండేవాడు. నరేష్ జిల్లాలోని యశ్వంతాపూర్ క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ఫైనల్ ఈయర్ పరీక్షలు రాశాడు. సెలవులు కావడంతో తండ్రికి వ్యవసాయ పనులలో చేదోడు..వాదుడుగా ఉండేందుకు తండ్రితో ద్వీచక్ర వాహనంపై వెళ్తున్న నరేష్..విధి వక్రీకరించడంతో అకాల మృతికి గురయ్యాడు. మృతుడు బాలాజీకి భార్య జ్యోతి, కుమార్తె శిరీష ఉన్నారు. భర్తతో పాటు చేతికి అంది వచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో జ్యోతి గుండెలవిసెల రోదిస్తున్న తీరు పలువురి హృదయాలను కలచివేసింది. తండ్రి, కొడుకుల అకాల మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ యాదవ్ తెలిపారు



## వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : గౌతమి నగర్‌లోని రైస్ మిల్లులో నిల్వ ఉంచిన రైతుల వడ్లను వెంటనే కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సూచించారు.సోమవారం గౌతమి నగర్‌లోని రైస్ మిల్లును సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అక్కడ నిల్వ ఉన్న వడ్ల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లు యజమానితో మాట్లాడిన ఆయన, రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా త్వరితగతిన కొనుగోలు చేయాలని కోరారు. వడ్ల కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అయితే రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పని చేసి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసు లో నిందుతుడికి 4 యేండ్ల జైలు శిక్ష

- **11 వేల జరిమానా.**
- **తీర్పునిచ్చిన ఖని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్.**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మద్యం షాపులో గలాటా సృష్టించిన వారిని వారించిన పులిరాజు పై ,అడ్డుకున్న పారుపల్లి శ్రీనివాస్ పై పగిలిన బీరు సీసా తో దాడి చేసిన కేసులో నిందితుడైన 8 ఇంక్లైన్ కాలనీ కి చెందిన పట్టమరపు దావిదు పై నేరం రుజువు కావటం తో 4 సంవత్సరాల జైలు శిక్ష ,11 వేల రూపాయల జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు నిచ్చారు.వివరాలు...ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం...8 ఇంక్లైన్ కాలనీ లో ని ఓ వైన్ షాప్ లో నవంబర్ 29 ,2022 న కాలనీ లో వైన్ షాప్ లో నిందితుడైన దావిదు,కొల్లి రాజు లు మద్యం సేవిస్తూ ,మద్యం సీసా లు ఎత్తి వేస్తూ గలాటా సృష్టిస్తుండగా అక్కడి ఉన్న పులి రాజు వారించాడు.దీంతో కక్ష పెంచుకున్న దావిదు మద్యం షాప్ నుంచి బయటకు వచ్చి పగిలిన బీరుసీసా తో పులిరాజు ఎడమ వైపు మెడ మీద 3 సార్లు పొడిచాడు.అప్పుడే వద్దని వరించిన పిర్యాదు దారుడు పారుపల్లి శ్రీనివాస్ ను సైతం పెదవి పై అదే సీసా తో గాయపర్చాడు.శ్రీనివాస్ పిర్యాదు మేరకు అప్పటి 2 వ టౌన్ సీఐ అఫ్జలుద్దీన్ కేసు నమోదు చేసుకోగా ప్రస్తుత రెండవ టౌన్ సీఐ ప్రసాదరావు,ఆధ్వర్యం లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ఎలిగేటి మల్లేశం 11 మంది సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా ,కోర్ట్ అదనపు పబ్లిక్ ప్రాసెక్యూటర్ చెలికల పద్మజ తన వాదనలు వినిపించగా నిందితుని పై నేరం రుజువు కాగా ఖని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్ శిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు.నిందుతుని కి శిక్ష పడటం లో కృషి చేసిన ప్రాసిక్యూషన్ టీమ్ ని ఖని ఏసీపీ మడత రమేష్,సీపీ ఎంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలిపారు.

## జ్యోతికా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ -- 2026

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎన్టీపీసీ పరిధిలోని జ్యోతికా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "సమ్మర్ క్యాంప్ -- 2026" నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్‌ను మే 24 నుంచి జూన్ 7 వరకు (తాత్కాలికంగా) జ్యోతికా క్లబ్ ప్రాంగణంలో నిర్వహించనున్నారు.ఈ సమ్మర్ క్యాంప్‌లో ఎన్టీపీసీ సభ్యులు, నాన్ మెంబర్ ఎన్టీపీసియన్లు, ఇతర పాల్గొనేవారు, వారి కుటుంబ సభ్యులు మరియు పిల్లలు పాల్గొనవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.నమోదులు "ఫస్ట్ కమ్ -- ఫస్ట్ సర్వ్" విధానంలో స్వీకరించబడతాయని తెలిపారు. ఆసక్తి గల వారు క్యూ ఆర్ కోడ్ లేదా రిజిస్ట్రేషన్ ఫారం ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. ఒకరికి పైగా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కూడా కల్పించారు. నమోదు చివరి తేదీ మే 19, 2026గా నిర్ణయించారు.సమ్మర్ క్యాంప్‌లో థియేటర్ వర్క్‌షాప్, జుంబా ఫిట్‌నెస్, డాన్స్ వర్క్‌షాప్, బిల్లియర్డ్స్ టోర్నమెంట్, కుంగ్‌ఫూ/వుషు శిక్షణ, అబాకస్ కోచింగ్, వేదిక్ మ్యాథ్స్ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.పిల్లలలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఫిట్‌నెస్, క్రమశిక్షణ, గణిత నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్యాంప్ ముగింపు సందర్భంగా ప్రతిభ ప్రదర్శనలు, ప్రజెంటేషన్లు మరియు బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## వంగరలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు 24 నుంచి ప్రారంభం

హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ మే 18/అక్షరం న్యూస్ -:



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో గ్రామదేవత శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షికోత్సవ మహోత్సవాలు ఈ నెల 24, 25, 26 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు, పోచమ్మ,ఎల్లమ్మ బోనాలు,కళ్యాణకథ, ఎల్లమ్మ వేషాధారణ, బలి ప్రధానం తదితర సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## నారాయణపురం కమ్యూనిటీ హాల్లో ఘనంగా

# 99 రోజుల ప్రణాళిక సమీక్ష సమావేశం





- **గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం..**
- **ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**
- **27 గ్రామపంచాయతీల సర్పంచులు,**
- **కార్యదర్శులు, అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18 (అక్షరం న్యూస్)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "99 రోజుల అభివృద్ధి ప్రణాళిక"పై సోమవారం విస్తృత స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండలంలోని 27 గ్రామపంచాయతీల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.నూతనంగా ప్రారంభించిన కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు హాజరుకావడంతో సభా ప్రాంగణం సందడిగా మారింది. సమావేశం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించి అక్కడి సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే గ్రామీణాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళిక ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం, వీధి దీపాలు, పల్లె ప్రకృతి వనాల అభివృద్ధి, వైద్య సేవలు, విద్యా సదుపాయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజలతో మమేకమై పని చేసే అధికారులు మాత్రమే మంచి ఫలితాలు సాధించగలరని అన్నారు.సమావేశంలో పాల్గొన్న సర్పంచులు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి కొరత, అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల మరమ్మతులు, రైతులకు సాగునీటి సమస్యలు వంటి అంశాలపై వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆయా శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

పంచాయతీరాజ్ శాఖ అధికారులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ నిధులు ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించబడాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, చెత్త నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.ఎంపీడీవో, తహసీల్దార్‌లు గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ గ్రామ సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు పెద్దవిగా మారకముందే పరిష్కరించేందుకు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. మండలంలోని గ్రామాలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కొత్త కమ్యూనిటీ హాల్ నిర్మాణం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.సమావేశంలో వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు తమ శాఖల పనితీరును వివరించారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్ర చర్చ జరిగింది.గ్రామాల్లో అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి కావాలని, కాంట్రాక్టర్లు నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు.సమావేశం అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కూడా తమ గ్రామ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





## రక్తదానంతోనే సాటివారికి ప్రాణదానం

- శ్రీమాతా డెవలపర్స్ చైర్మన్ కాసర్ల రాజు.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 18/ అక్షరం న్యూస్ -:

శ్రీమాతా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో సంస్థ డైరెక్టర్ల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ కాసర్ల రాజు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో, ప్రమాదాల సమయంలో మరియు క్యాన్సర్, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాధితులను కాపాడటంలో మనం చేసే రక్తదానం ఎంతో కీలకమని, ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని అన్నారు.18 నుండి 65 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తకణాల ఉత్పత్తి మెరుగుపడటమే కాకుండా గుండె జబ్బుల ముప్పు తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుందని, రక్తదానంపై ఉన్న అపోహలను వీడి ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం శ్రీమాతా డెవలపర్స్ కుటుంబ సభ్యుల సమక్షంలో కాసర్ల రాజు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోగా, రక్తదానం చేసిన దాతలకు ఆయన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. కాగా ఈ మెగా శిబిరంలో సేకరించిన 202 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ రంగ బ్లడ్ బ్యాంక్‌లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గుజ్జుల కుమార్, నాయకులు పుల్లయ్య, శ్రీనివాస్ గౌడ్, జగన్, జెట్టి శ్రీనివాస్, కంపెనీ సీఎంఓ, డైరెక్టర్లు కోట మల్లేష్, బొడ్డు సుమన్, బొడ్డుపల్లి రవి, డాక్టర్ శ్రీనివాస్, పరశురామ్ గౌడ్, బండ రాజన్న, కొమిరిశెట్టి శ్రీనివాస్, గడ్డం శ్యామ్ కుమార్ గౌడ్, సంతోష్, రమేష్, శ్రీధర్, సంపత్, విజయ్, శ్రీను, మేఘన, శ్రీజ, అనయ ఫౌండేషన్ ప్రతినిధి ఆకుల నవీన్, టిఎక్స్ హాస్పిటల్ ప్రతినిధులు, పెద్దపల్లి, గోదావరిఖని బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు వెంకటేష్, వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన హౌస్ లిస్టింగ్ పనితీరును పరిశీలించిన తహశీల్దారు బి.రాజేష్



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి / మే18/అక్షరం న్యూస్ -:

హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర, మల్లారం,గట్ల నర్సింగపూర్ గ్రామాలలో సోమవారం నిర్వహిస్తున్న జనగణన హౌస్ లిస్టింగ్ బ్లాక్స్ (హెచ్ఎల్‌బీలు) నమోదు ప్రక్రియను తహశీల్దారు బి.రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జనగణన నమోదు అధికారుల పనితీరును సమీక్షించి వారికి పలు సూచనలు చేశారు.ఇంటింటి సర్వేను ఖచ్చితత్వంతో నిర్వహించి ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమయపాలనతో విధులు నిర్వహించాలని సూచించారు.జనగణన ప్రక్రియలో నాణ్యత పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వానికి అవసరమైన గణాంక సమాచారం సక్రమంగా నమోదైతేనే భవిష్యత్ ప్రణాళికలు సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రణాళిక గణాంక అధికారి (ఎంపీఎస్ఓ) ఎం. రాజ్‌కుమార్,మండల అదనపు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ బస్టాండ్ అభివృద్ధిపై ఆర్టీసీ అధికారులతో కాంగ్రెస్ నాయకుల చర్చ.



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 18 / అక్షరం న్యూస్ –:
తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులను కలిసి ముల్కనూర్ బస్టాండ్ అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఓఎస్‌డీ వేణు,సీటీఎం సుధీర్,ఆర్టీసీ సీఈ కవితతో పాటు ఇతర ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. ముల్కనూర్ బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్ నిర్మాణం,షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు, ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాల కల్పన వంటి అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. అధికారులు స్పందిస్తూ ముల్కనూర్ బస్టాండ్ అభివృద్ధి ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి త్వరలోనే అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు నాయకులు వెల్లడించారు. ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, మంగ రామచంద్ర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్సిహెచ్పి సమస్యల పై ఆర్సిహెచ్పి హెచ్.ఓ.డి, అజ్మీర్ శ్రీనివాస్ ను కలిసిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 18 / అక్షరం న్యూస్ –: సోమవారం రోజున ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి ఆర్సిహెచ్పిలో ఉన్న సమస్యలపై హెచ్ఓడి, అజ్మీర శ్రీనివాస్ ను కలవడం జరిగింది, ముఖ్యంగా ఆర్ సి హెచ్ పి నందు టెక్నీషియన్స్ రిటైర్మెంట్, అయినందున ఎలక్ట్రిషన్ మరియు ఫిట్టర్స్ ఖాళి లను త్వరగా ఫుల్ ఫిల్ చేయాలని, టెక్నీషియన్స్ లీవ్ పెట్టాలన్న టెక్నీషియన్స్ లేక లీవ్ కూడా దొరకడం లేదు, వారు చాలా ఇబ్బంది పడుతున్నారు అని అర్హులైన వారికి త్వరగా ప్రమోషన్ ఇచ్చే విధంగా చూడాలని, ప్రతి సంవత్సరం వచ్చే ఇంక్రిమెంట్ కూడా అందరికీ వచ్చే విధంగా చూడాలని, ముఖ్యంగా బొగ్గు లారీల వల్ల డస్ట్ బాగా లేస్తున్నందువల్ల ఆర్ సి హెచ్ పి పరిధిలో ఉన్న రోడ్లన్నీ వాటర్ స్ప్రే చేయించాల్సిందిగా, అలాగే ఆర్ సి హెచ్ బి బ్యాక్ షిఫ్టో చేసే టెక్నీషియన్ మరియు కన్వర్ ఆపరేటర్లకు, జనరల్ అసిస్టెంట్లకు రానున్నది వర్షకాలం కావున రేన్ కోట్లు (ప్యాంట్ షర్ట్)టైపు ఇచ్చే విధంగా చూడాలని, అర్ సి హెచ్ పీ నందు ఎం.వి డ్రైవర్లకు లెదర్ షూ ఇచ్చే విధంగా చూడలని, మరియు ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్సిహెచ్పి, హెచ్ఓడి, కు ఐఎన్టీయూసీ యూనియన్ ఆర్సి హెచ్పి లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరడం జరిగింది, వారు సానుకూలుగా స్పందించి పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది ఈ సమావేశంలో ఫిట్ కార్యదర్శి డి.శంకర్ బాబు, నాయకులు, కృష్ణమోహన్, ఎస్. సాంబశివరావు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కే.కుమార స్వామి, డి. ఉమేష్, దాసరి శ్రీనివాస్,డి.ప్రవీణ్ కుమార్,నరేష్, రమేష్, దుర్గ ప్రసాద్, సంజయ్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలా షులు, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ ఆడపిల్లలకు ఆర్థిక సాయం

**• అండగా నిలిచిన ఉపాధ్యాయ బృందం**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే –17(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండలము పోతుగల్ చెందిన పుట్ట రజిత అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది . ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా దిక్కుతోచని పరిస్థితిలో ఉండడంతో వారికి సోమవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు వివరాల్లోకి వెళితే ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన పుట్ట బాల్ రాజు రజిత లకు సాయి ప్రియ, సాయి ప్రసన్న ఇద్దరు కుమార్తె లు బాల్ రాజు నాలుగు సంవత్సరాల క్రితంగుండె పోటు మృతి చెందాడ్నుc మృతుని భార్య రజిత బీడీలు చూడుతూ పిల్లలను పోషించుకుంటున్న క్రమంలో ఆమె కూడా ఇటీవల మృతి చెందడం తో ఇద్దరు ఆడపిల్లలు ఆనాథలుగా మారారు. రజిత యొక్క చిన్న కూతురు చదువుతున్నటువంటి మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాల సిరిసిల్ల ప్రిన్సిపాల్ సుస్మిత వారి సహచర బృందం సోమవారం వారి కుటుంబం ను పరామర్శించారు. మేమున్నామంటూ గుండె ధైర్యం చెప్పి,తమ వంతు సహాయంగా రు.16000 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేసారు.వారికీ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

## పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు నీరసంగా సైకిల్ పై ప్రయాణించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

**• సామాన్యుడిపై బారం పడుతొందని ఎమ్మెల్యే బిర్ల ఆవేదన వ్యక్తం.**



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 18 : అక్షరం న్యూస్ : సోమవారం రోజు ఉదయం 6 గంటల నుండి యాదగిరిగుట్ట నుండి ఆలేరు వరకు సైకిల్‌పై ప్రయాణించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్ , డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో పేద మరియు సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వ హయాంలో సామాన్య ప్రజలు మళ్లీ సైకిళ్లపై ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. అనంతరం వంగపల్లి మీదుగా ప్రయాణిస్తూ అక్కడి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వడ్ల కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ధాన్యం కొనుగోలు పారదర్శకంగా మరియు వేగవంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులు పండించిన ప్రతి గింజకు సరైన ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో లారీలు, తూకం, హమాలీలు వంటి సౌకర్యాలు సమయానికి అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలిగితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రైతుల గోస పట్టించుకోకుండా రాజకీయాలు చేయటం సిగ్గుచేటు



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 18 : అక్షరం న్యూస్ – : సోమవారం రోజు ఆత్మకూర్(యం) మండల పరిధిలో గల సబ్ మార్కెట్ యార్డు లో గల వడ్ల కొనుగోలు కేంద్రమును పరిశీలించన స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉండి కూడా రైతుల సమస్యలను పట్టించుకోకుండా రైతుల పక్షాన కొట్లాడిన మాపైన నిందలు వేయటం సిగ్గుచేటు ఆదివారం రోజు లారీలు వస్తాయ అమలి కూలీలకు సెలవు దినం అని అంటున్న మీకు మార్కెట్ యార్డు కి వచ్చే లారీలు కనిపించటం లేదా, అస్సలు అధికార పార్టీ అని గొప్పలు చెప్పుకునే మీరు మన ఆత్మకూర్(యం) పట్టణ కేంద్రంలో ఎంత మంది రైతుల వడ్లు ఉన్నాయి ఎంత మందివి రైతల వడ్లు కాంట అయ్యాయి అనే సోయి అన్న మీకు ఉందా,మార్కెట్ ప్రారంభించి 40 రోజులు దాటినా ఇప్పటికి 130 మంది రైతులకు 30 పైన రైతులవి 24 లారీల లోడ్ అయిపోయింది అంటే మీ ప్రభుత్వం యొక్క పని తీరు అర్థం అవుతుంది. ఆదివారం అమలి కూలీల సెలవు అని కూడా తెలియదా సర్పంచ్ కి అని విమర్శ చేసిన మీకు బయట వేరే మిల్లల నుండి బీహార్ అమలిలతో మన మార్కెట్ యార్డుకి వడ్లు లోడ్ చేసిన లారీలు ఎన్ని వచ్చాయో మీకు తెలుసా, ఎమ్మెల్యే కి చెప్పి కొనుగోలు వేగవంతం చేసి చూపించండి అంతేకానీ చిల్లర రాజకీయ విమర్శలు చేస్తూ నవ్వుల పాలు కాకండి, రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే రైతులను కలిసి మనోధైర్యం నింపండి అంతేకాని అవగహన లేని విమర్శలు చేసి అపహాస్యం కాకండి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండలపార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ మజ్జిక నరేష్ ,రైతులు ఎలాగందుల మల్లయ్య, గుండెబోయిన సత్తయ్య,నాతి రాజు, మజ్జిక రాంబాబు, నాయకులు లోడి వెంకటయ్య గడ్డం సతీష్, గట్టు విశాల్, ఎండీ అహ్మద్, పంజాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సమాజం రాజకీయంగా మరింత బలపడాలి



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /మే 18 : అక్షరం న్యూస్ : “వచ్చే రోజుల్లో పదిమంది కురుమ బిడ్డలు ఎమ్మెల్యేలుగా అసెంబ్లీలో అడుగు పెట్టాలి. కురుమ సమాజం రాజకీయంగా, సామాజికంగా మరింత బలపడాలి” అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఉప్పల్ రామంతపూర్‌లో నిర్వహించిన శ్రీ బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, కురుమలు అంటే నమ్మకానికి మారుపేరని అన్నారు. సమాజం కోసం కష్టపడే స్వభావం, ఇచ్చిన మాట నిలబెట్టుకునే గుణం కురుమల ప్రత్యేకత అని కొనియాడారు. కురుమ సమాజం ఐక్యంగా ఉంటే రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం సాధించగలదని, యువత ముందుకు వచ్చి నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## బండి సంజయ్ కి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ మహిళ నేతలు ప్రత్యేక పూజలు.



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 18 : అక్షరం న్యూస్ : కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కి సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ మహిళ నేతలు మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి , కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
కేంద్ర హోం శాఖ సహాయమంత్రికి సద్బుద్ధిని ఇవ్వమని వారు అమితంగా విశ్వసించే చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించి వేడుకోవడం జరిగింది. కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నంతకాలం పోలీసులు గాని ఈ రాష్ట్ర యంత్రాంగం గాని మైనర్ బాలిక పెట్టిన కేసును నీరు గారిచే ప్రయత్నం చేస్తుంది కాబట్టి, తప్పును తప్పని ఒప్పుకోమని అందరికీ ఒకే న్యాయమని చెప్పిన బండి సంజయ్ మాట నిజం చేసేటట్టు బండి సంజయ్ కి మానసిక శక్తిని ఇవ్వమని వీలైతే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, తద్వారా రాష్ట్ర పోలీసులు ఇంకా ఆలస్యం చేయకుండా వెనువెంటనే చట్ట ప్రకారం బండి సాయి భగీరథ మీద చర్యలు తీసుకుంటారని, అమ్మవారిని వేడుకున్నారు..

## ఎస్ ఐ ఆర్ లో భాగంగా ప్రతి ఇంటింటికి జాగ్రత్తగా సర్వేలు చేయాలి తహసిల్దార్





ఓదెల/ పెద్దపల్లి మే 18(అక్షరం న్యూస్)
ఓదెల మండలంలోని రైతు వేదికలో ఎస్ ఐ ఆర్ 2026 పై అవగాహన కార్యక్రమం మండల తహసిల్దార్ దిరాజ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా తహసిల్దార్ మాట్లాడుతూ జూన్ 25 2026 నుండి ఎస్ ఐ ఆర్ లో భాగంగా ప్రతి ఇంటింటికి సర్వే నిర్వహించడం జరుగుతుంది కావున అందరు ఓటర్లు తమ ఉరిలోని బి ఎల్ ఓ ల ద్వారా ఓటర్ మాపింగ్ చేపించుకోవాలని విజ్ఞప్తి చేసారు ఇందుకోసం 2002 వోటర్ లిస్టులోని వివరాలు ఒక్కవేళ 2002 లో ఓటరుగా నమోదైతే లేదా యొక్క తల్లి తండ్రులు లేదా తాత నానమ్మల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు చివరి ఎస్ ఐ ఆర్ 2002 లో జరిగింది కావున వాటి వివరాలు ఓటర్స్.ఎక్.గోవో.ఇన్. ద్వారా సెర్చ్ చేసుకునే అవకాశం ఉంది అని తెలిపారు దీనికి అందరూ సహకరించావలసిశీధిగా .విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమానికి సర్పంచ్లు రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి పల్లె కనకయ్య గంగిశెట్టి ప్రభాకర్ గోలి లింగారెడ్డి తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు గిర్ధవర్లు, వివో ఏ లు, రేషన్ డీలర్లు, బి ఎల్ వో లు లు , జి పి ఓ లు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈజ్ మెంట్ ప్రకారం తన పొలానికి దారి కనిపించాలని కలెక్టర్కు ఫిర్యాదు

ఓదెల/ పెద్దపల్లి మే 18(అక్షరం న్యూస్)
ఓదెల గ్రామానికి చెందిన తాటికొండ రమేష్ తనకు సర్వే నెంబర్ 943లో 1 ఎకరం 5 గుంటల వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ, చుట్టుపక్కల వ్యక్తులు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని పెద్దపల్లి కలెక్టరేట్లోని సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఇంతకుముందు ప్రభుత్వ సర్వేరు హద్దులు నిర్ణయించి రాళ్లు పెట్టినా వాటిని తొలగించి భూమిని ఆక్రమిస్తున్నారని ఆరోపించాడు. గత ఆరు సంవత్సరాలుగా ట్రాక్టర్లు, హార్వెస్టర్లు రానీయకుండా సాగు అడ్డుకుంటున్నారని వాపోయాడు. రెండు బావులు కూడా వినియోగించుకోనివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపాడు. పలుమార్లు కలెక్టర్లు, ఎమ్మార్వో, అధికారులను కలిసినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈజ్‌మెంట్ హక్కు ప్రకారం తన పొలానికి దారి కల్పించి న్యాయం చేయాలని కోరాడు.

## కొత్తగూడ లో అదిరిపోయిన 2 కే రన్ పరుగులు తీసిన యువత - ఎస్సై రాజుకుమార్



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే18(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా: కొత్తగూడ మండలం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికల 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 2కే మారథాన్ రన్‌ఉత్సాహంగా సాగింది. ఈ పరుగును ఎంపీడీవో మీర్జా మునవర్ బేగ్ ప్రారంభించారు. అంబేద్కర్ సెంటర్ నుండి బైపాస్ రోడ్డు వరకు సాగిన ఈ పరుగులో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. “యువతే దేశానికి ఆదర్శం” అని, యువత శారీరక దృఢత్వంతో పాటు సామాజిక చైతన్యం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు కుమార్, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ మరియు స్థానిక యువజన నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శిరబోయిన కోమల భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే18(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గుంజేడు కు చెందిన

కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ శిరబోయిన కళ్యాణ్ వారి మాతృమూర్తి శిరబోయిన కోమల గారు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న తరుణంలో స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని వ్యక్తం తెలిపి మనోధైర్యాన్ని కల్పించి కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు కోమల అమ్మవారి భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, ఈ కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, స్థానిక సర్పంచ్ తొలెం అనంతరావు మాజీ ఎంపిటిసి బుర్కా నరేందర్ పుష్పలత, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లు రమేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ సోషల్ మీడియా ఒ ఎన్ రోలర్ కందుల సందీప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోలెం వెంకన్నకొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే ఉపేంద్ర చారి యూత్ కాంగ్రెస్ నాయకులు యాదగిరి కిరణ్ మరియు గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలి







- **ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి..**
- **వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 18 వైరా (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో యువజన అండ్ క్రీడల వారోత్సవాల్లో భాగంగా

వైరా పట్టణంలోని రిజర్వాయర్ బతుకమ్మ ఘాట్ వద్ద టూ కే వాక్ యోగ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగ వల్ల జరిగే ఉపయోగాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా

మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ..ఆరోగ్యం ,క్రమశిక్షణ కలిగి ఉండాలని, వ్యాయామం, యోగ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు.మాదక ద్రవ్యాలు, మద్యం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకొని యువత వాటికి దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత తెలంగాణగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. "నో టు డ్రగ్స్-ఎస్ టు ఎక్సర్సైజ్"నినాదం దిశగా ప్రతి ఒక్కరు ఆరోగ్యం వైపు అడుగులు వేయాలని, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా శారీరక రుగ్మత, మానసిక ఆందోళనల నుంచి బయటపడవచ్చు అని, అనారోగ్యం దరిచేరకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, డాక్టర్స్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాపా మురళీకృష్ణ, ఎంపీడీవో సక్రు నాయక్, వైరా అదనపు ఎస్సై పవన్, ఎంఈఓ చావా శ్రీనివాస్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీ హర్ష, యోగా కార్యక్రమ నిర్వహికులు రాయల కృష్ణారావు, పెనుగొండ ఉపేందర్ రావు, పాలిటి నరసింహారావు, మున్సిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక చిన్న రన్ చేసి ఆరోగ్యంగా ఉండండి..




- **ఓకే రన్ కార్యక్రమంలో**
- **అధికారులు ప్రజాప్రతినిధులు**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ మే 18 (అక్షరం న్యూస్)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్" లో భాగంగా, "తెలంగాణ రైజింగ్" మరియు "స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ" ఆధ్వర్యంలో తల్లాడ మండలం, జెడ్.పి. ఉన్నత పాఠశాలలో సోమవారం గంటలకు "ఫిట్ ఒ యాక్టివ్ తెలంగాణ: 2కె వాకథాన్ ఒ ఫిజికల్ లిటరసీ (యోగా ఒ మెడిటేషన్)" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ టి కర్ణాకర్ రెడ్డి, ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు, మండల విద్యాధికారి దామోదర్ ప్రసాద్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు (పిఈటిలు), వివిధ శాఖల కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

2కె వాకథాన్‌ను జెడ్.పి. ఉన్నత పాఠశాల నుండి ప్రారంభించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు నినాదాలు చేస్తూ వాకథాన్‌లో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించారు. యోగా గురువులు విద్యార్థులకు, పాల్గొన్న వారికి పలు ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని, రోజూ కనీసం 30 నిమిషాలు నడక, యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. "ఫిట్ తెలంగాణ" లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.




## వేసవి అలసట తగ్గాలంటే ఈ డైట్ ఫాలో అవ్వండి



వేసవి తీవ్రత రోజు రోజుకూ పెరుగుతోంది. ఎండ వేడి కారణంగా శరీరం త్వరగా అలసిపోతుంది. అందుకే ఈ కాలంలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చాలామంది ఎక్కువగా నీరు తాగితే సరిపోతుందని అనుకుంటారు. కానీ అధిక చెమట కారణంగా నీటితో పాటు ఖనిజాలూ తగ్గిపోతాయి. అందువల్ల నీటితో పాటు కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలను కూడా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

### తేలికపాటి ఆహారం తీసుకోవాలి

వేసవిలో ఎక్కువగా వేయించిన, కారంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఇవి శరీర ఉష్ణోగ్రతను పెంచి చెమటను ఎక్కువగా వచ్చేలా చేస్తాయి. దీని వల్ల డీహైడ్రేషన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అందుకే ఆకుకూరలు, పప్పుధాన్యాలు వంటి తేలికపాటి ఆహారాలను తీసుకోవడం మంచిది.

### పెరుగు, మజ్జిగ

రోజువారీ ఆహారంలో పెరుగు, మజ్జిగ లేదా లస్సీ తీసుకుంటే శరీరం చల్లగా ఉండటంతో పాటు అలసట కూడా తగ్గుతుంది.

### నిమ్మరసం, కొబ్బరి నీరు

నిమ్మరసం, కొబ్బరి నీరు వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడతాయి. ఇవి శరీరంలోని ఎలక్ట్రోలైట్లను భర్తీ చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు శరీరానికి శక్తిని అందిస్తాయి. రోజుకు ఒకటి లేదా రెండు సార్లు వీటిని తీసుకోవడం మంచిది.

### నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు

పుచ్చకాయ, దోసకాయ, నారింజ, పైనాపిల్ వంటి పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. వీటిని తరచూ తీసుకుంటే శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. తాజా పండ్ల రసాలు కూడా శరీరానికి శక్తిని అందిస్తాయి.

### పుదీనా ఉపయోగించండి

పుదీనా చట్నీ, పుదీనా రసం లేదా డీటాక్స్ పానీయాలు వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు శరీరాన్ని తాజాగా ఉంచుతాయి.

### కెఫిన్, ఆల్కహాల్ తగ్గించాలి

టీ, కాఫీ, ఆల్కహాల్ వంటి పానీయాలను ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు. ఇవి శరీరంలోని నీటి శాతాన్ని తగ్గించి డీహైడ్రేషన్‌కు కారణమవుతాయి.



# పెరుగును తినడంలో చాలా మందికి ఉండే అపోహలు ఇవే..



చాలా మంది ఆహారంలో భాగంగా పెరుగును తీసుకుంటూ ఉంటారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా తినే ఆహారాల్లో ఇది కూడా ఒకటి. పెరుగు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిలో ప్రోబయోటిక్స్ తో పాటు ప్రోటీన్, క్యాల్షియం, పేగు ఆరోగ్యానికి ఉపయోగపడే మంచి బ్యాక్టీరియా సమృద్ధిగా ఉంటాయి. పెరుగు పేగు ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పెరుగు ఆరోగ్యానికి మేలు చేసేదే అయినప్పటికీ దీనిపై చాలా మంది అనేక సందేహాలను కలిగి ఉన్నారు. కనుక పెరుగు తీసుకోవడంపై ఉన్న అనేక అపోహల గురించి అలాగే వాటి వెనుక వాస్తవాల గురించి వైద్యులు ఏమంటున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం. పెరుగును తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను సమతుల్యం చేస్తుంది

### దగ్గు, జలుబు వస్తాయా..?

పెరుగును తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తాయని చాలా మంది పెరుగుకు దూరంగా ఉంటారు. కానీ ఇది నిజం కాదని పెరుగు తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు వంటి సమస్యలు రావని వైద్యులు చెబుతున్నారు. అయితే సున్నితమైన శరీరతత్వం కలిగిన వారు చల్లటి పదార్థాలను తీసుకోవడం వల్ల వారికి కొద్దిగా సమస్య కలిగే అవకాశం ఉందని వైద్యులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా రాత్రి భోజనంలో కూడా చాలా మంది పెరుగును తీసుకోరు. కానీ ఆరోగ్యవంతులు రాత్రి భోజనంలో కూడా పెరుగు తీసుకోవచ్చని అయితే అది రాత్రి 7 గంటల లోపు తీసుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇక పాలు మంచివా, పెరుగు మంచిదా అనే సందేహం కూడా చాలా మందికి వస్తూ ఉంటుంది. జీర్ణక్రియ పరంగా పెరుగు చాలా మంచిదని పాల కంటే పెరుగు సులభంగా జీర్ణమవుతుందని కనుక పెరుగే సరైన ఎంపిక అని వైద్యులు చెబుతున్నారు.

### డయాబెటిస్ ఉంటే తినవచ్చా..?

పెరుగు ఆమ్లత్వం కలిగిస్తుందని చాలా మంది భావిస్తారు. కానీ పెరుగు ఆమ్లత్వాన్ని తగ్గిస్తుందని వైద్యులు చెబుతున్నారు. అయితే బాగా పులిసిన పెరుగు మాత్రం కొద్దిగా ఆమ్లత్వం లక్షణాలను ప్రేరేపిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. డయాబెటిస్ రోగులు పెరుగు తీసుకోకూడదని చాలా మంది పెరుగుకు దూరంగా ఉంటారు. పెరుగు తీసుకోవడంపై ఉన్న అపోహల్లో ఇది కూడా ఒకటి. అయితే చక్కెర లేని పెరుగు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ను కలిగి ఉంటుంది. కనుక చక్కెర లేకుండా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు పెరుగును తీసుకోవచ్చు. అదే విధంగా పెరుగు కడుపు ఉబ్బరాన్ని కలిగించదు. లాక్టోజ్ అసహనత ఉన్న వారిలో మాత్రమే పెరుగు కడుపు ఉబ్బరాన్ని కలిగిస్తుంది. పెరుగు తీసుకోవడంపై ఉన్న అతి పెద్ద అపోహల్లో ఒకటి చేపలతో పెరుగు తీసుకోకూడదని. కానీ ఇది నిజం కాదని చేపలు, చికెన్, మటన్ వంటి ప్రోటీన్ ఉన్న ఆహారాలతో పెరుగు తీసుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. అలాగే చాలా మంది బయట ప్యాకెట్ లలో లభించే పెరుగును తింటూ ఉంటారు. కానీ బయట లభించే పెరుగు కంటే ఇంట్లో తాజా పెరుగును తీసుకోవడమే మంచిది. రోజుకు సగటున ఒక కప్పు మోతాదులో పెరుగును తీసుకోవచ్చు. పాల సంబంధిత ఆహారాలను బాగా తట్టుకునే వారికి రోజూ పెరుగు తీసుకోవడం సురక్షితమేనని పెరుగు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని కనుక దీనిని తీసుకునే ప్రయత్నం చేయాలని వైద్యులు చెబుతున్నారు.

# సామాన్య ప్రజలకు వరుస షాకులు !!.





- నిత్యావసరాల ధరలతో సామాన్యుడికి చుక్కలు
- వంటింట్లో పెరుగుతున్న ఖర్చుల భారము
- పాల ధరల పెంపుతో పెరుగుతున్న ఆర్థిక ఒత్తిడి
- గ్యాస్ సిలిండర్ ధరలపై ఆందోళన
- వ్యక్తిగత పరిశుభ్రత వస్తువుల ధరల పెరుగుదల
- ద్రవ్యోల్బణ ప్రభావం మరియు ప్రజల ఆవేదన



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్ /మే 18(అక్షరం న్యూస్ )

ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని గమనిస్తే "కాదేదీ ధరల పెరుగుదలకు అనర్హం" అన్నట్లుగా ఉంది. గ్యాస్ సిలిండర్ నుండి నిత్యం వాడే పాల వరకు ప్రతి వస్తువు ధర పెరిగి సామాన్యుడి వంటింట్లో మంటలు రేపుతోంది. మధ్యతరగతి, పేద ప్రజలు తమ నెలవారీ బడ్జెట్‌ను సరిదిద్దుకోలేక సతమతమవుతున్నారు. ఒకప్పుడు పండగ వస్తేనే ధరలు పెరుగుతాయని భయపడే పరిస్థితి ఉండేది, కానీ ఇప్పుడు రోజుకో కొత్త ధర వినియోగదారులకు షాక్ ఇస్తోంది

### వంటింట్లో ఆయిల్ మంటలు..

వంట గదిలో అత్యంత కీలకమైన వంట నూనె ధరలు ఇప్పుడు అదుపు తప్పాయి. గతంలో లీటర్ ధర సుమారు



రూ. 150 ఉండేది, అది ఇప్పుడు ఏకంగా రూ.170 నుండి రూ. 200 వరకు చేరుకుంది. అయితే మధ్యతరగతి కుటుంబాల నెలవారీ బడ్జెట్‌లో కేవలం నూనె కోసమే అదనంగా రూ. 500 నుండి రూ. 800 వరకు కేటాయించాల్సి వస్తోంది. నూనె ధరల పెరుగుదల ప్రభావం బయట దొరికే టిఫిన్స్, భోజనాల ధరల మీద కూడా పడే అవకాశం



ఉంది

### పాల ధరల భారం..

చిన్నారుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ అవసరమైన పాల ధరలను పెంచుతూ ప్రముఖ డైరీ సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి.అమూల్, మదర్ డెయిరీ సంస్థలు లీటర్ పాలపై రూ. 2 చొప్పున ధర పెంచాయి.

ఇది చిన్న మొత్తంగా అనిపించినా, నెలాఖరుకు వచ్చేసరికి సామాన్య కుటుంబాలపై గణనీయమైన భారాన్ని మోపుతోందిం

### ముంచుకొస్తున్న 'గ్యాస్' ముప్పు..

ఇప్పటికే పెరిగిన ధరలతో సతమతమవుతున్న జనాలకు గ్యాస్ సిలిండర్ రూపంలో మరో ముప్పు పొంచి ఉంది. త్వరలోనే సిలిండర్ ధరలు మళ్లీ పెరిగే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాల అంచనా. అయితే వంట గ్యాస్ ధర పెరిగితే అది పరోక్షంగా అన్ని సేవలపై ప్రభావం చూపుతుంది

### వ్యక్తిగత పరిశుభ్రత వస్తువులూ ప్రియమే!

కేవలం ఆహార పదార్థాలే కాదు, నిత్యం వాడే సబ్బులు, షాంపూల ధరలు కూడా దాదాపుగా పెరగనున్నాయి. ఎఫ్.ఎం.సి.జి కంపెనీలు తమ ఉత్పత్తి వ్యయం పెరగడంతో ఆ భారాన్ని వినియోగదారులపైకి నెట్టేందుకు సిద్ధమవుతున్నాయి

ఒకవైపు తక్కువ జీతాలు, మరోవైపు ఆకాశాన్నంటుతున్న ధరలు. దేనికోసం ఖర్చు చేయాలో, దేనిని ఆపాలో అర్థం కానీ పరిస్థితి. రోజురోజుకూ పెరుగుతున్న ఈ ధరలు సామాన్యుడి జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని సామన్య మధ్య తరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సామాన్యుడి ఆవేదన..

వరుసగా పెరుగుతున్న ధరలు సామాన్యుడి కొనుగోలు శక్తిని కుంగదీస్తున్నాయి. ఆదాయాలు పెరగకపోయినా, ఖర్చులు మాత్రం రెట్టింపు అవుతుండటంతో పొదుపు అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల కూరగాయల ధరలు కూడా మండిపోతున్నాయి. ఈ ధరల పెరుగుదల గొలుసుకట్టు చర్యగా మారి అన్ని రంగాలపై ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం జోక్యం చేసుకుని పన్నులు తగ్గించడం లేదా సబ్సిడీలు పెంచడం ద్వారా ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో సామాన్యుడు కనీస అవసరాలను తీర్చుకోవడమే గగనమయ్యే పరిస్థితి కనిపిస్తోంది.

# సంక్షోభాల సృష్టికర్తలు...మన పాలకులు !

హైదరాబాద్, మే 18 ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఓ సంక్షోభం వస్తూనే ఉంటుంది. ఇరాన్ సంక్షోభం ఇంకా ముగియలేదు. ట్రంప్ మరోమారు రంకెలు వేస్తున్నారు. బాంబులు వేస్తామని బెదిరిస్తున్నారు. ఇదే జరిగితే మరింత ఆర్థిక సంక్షోభం తప్పేలా లేదు. ఈ సంక్షోభాలకు భయపడి సంసారం చేద్దామ లేక ఇల్లు చక్కబెట్టుకుం దామా అన్నది పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రధాని మోడీ ఆర్థిక చర్యలు దిద్దుబాటు లాగా లేవు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన వేళ కేవలం కాన్వాయ్‌లో కార్లు తగ్గించడంతో సరిపెట్టేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్త చిన్నాభిన్నం అవుతోంది. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతోంది. సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. వేలకోట్లు వడ్డీలు కట్టడానికే వెచ్చిస్తున్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలు ముందు న్నాయి. అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేస్తున్నారు. ఇంట్లోకి వెళ్లి వండిపెట్టడమే తరువాయి అన్నట్లుగా పథకాలను వండి వారుస్తున్నారు. దీంతో ప్రభుత్వాన్ని నడపడానికి నిత్యం అప్పులు చేయడం, ఉన్న భూములను అమ్మేయడం అలవాటు చేసుకున్నారు. ఓట్ల కోసం నానాగడ్డి కరుస్తారనడానికి ఈ పథకాలే నిదర్శనం. ఇకపోతే పొదుపు విషయంలో ప్రజాప్రతినిధులకు లెక్కేలేదు. గతంలో మంత్రులు, ముఖ్యమంత్రులు సాధారణ ప్రజల్లాగా విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. హెలికాప్టర్లకు కొదవే లేదు. మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా చీటికీ మాటికీ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసరంగా వెళ్లడానికి వేరు. కానీ ప్రతి కార్యక్రమం కోసం విమానాలు, హెలికాప్టర్లు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చంద్రబాబు అయితే స్వచ్ఛాంధ్ర, పెన్షన్ల పంపిణీకి చేస్తున్న ఆర్భాటం అంతాఇంతాకాదు. వీటికి వెళ్లకుండా కార్యక్రమాలను నడిపించేవచ్చు. కానీ ఆయన నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లో ఉండడం కోసం నానా తంటాలు పడుతుంటారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలకు ప్రత్యేక విమానాల అవసరం ఏమిటన్నది బాబు చెప్పాలి. అంతెందుకూ, ఇదివరకు మంత్రులు రైళ్లలో ప్రయాణించేవారు. ఇప్పుడు ఎంతమంది రైలెక్కుతున్నారన్నది తెలియదు. అయితే విమానం లేదా భారీ కాన్వాయ్‌లు వేసుకొని ఊరేగుతున్నారు. మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు. ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారని కేంద్రమే ప్రకటించింది. అయినా భద్రతను కుదించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు ఆదర్శమని చెప్పాల్సిందే. హంగూ ఆర్భాటంలో ఆయన ముందుంటారు. ఆయిల్ సంక్షోభంతో ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ అడుగు ముందుకేసి మరింత జాగ్రత్తలు చేపట్టారు. మహానాడును సైతం వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయించారు. ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అయితే తమ కార్యక్రమాల్లో పొదుపు పాటించి, దుబారా ఖర్చులు తగ్గించుకోగలిగితే మంచిదే. కానీ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది. ముఖ్యమంత్రులు పాల్గొనే కార్యక్రమాలకు హంగూ ఆర్భాటం పెరిగింది. దుబారా అని ఆలోచించకుండా మన సొమ్ము కాదు కదా అని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తుంటారు. ఖర్చుల నియంత్రణ, పొదుపు అనేది ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నది కనిపించడం లేదు. మితిమీరిన ఖర్చులతో రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టేసారు. జగన్ ఉండగా అంతకు మించి అన్నట్లుగా డబ్బులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. విశాఖలో అత్యాధునిక గెస్ట్ హౌజ్‌లు కట్టుకున్నారు. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా మందీ మార్బలంతో పాటు, భారీ కాన్వాయ్‌లతో వెళు తుంటారు.

## నదుల అనుసంధానానికి ఆద్యుడు కె.ఎల్.రావ్

- పట్టిసీమ 5ఏళ్ళలోనే 50వేల కోట్ల సంపద సృష్టించింది.
- కె.ఎల్. రావ్ వర్ధంతి వేడుకల్లో మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి,మే18 భారతదేశ నీటిపారుదల చరిత్రను మార్చిన హీరాకుడ్, భాక్రానంగల్, శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి ప్రముఖ ఇంజనీర్ కె.ఎల్. రావు అని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. సోమవారం అమరావతి సచివాలయంలో పద్మభూషణ్ డాక్టర్. కె.ఎల్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్. కె.ఎల్ రావు సేవలు అందరికీ స్ఫూర్తి దాయకం, ఆదర్శనీయం అని అన్నారు.ఈ రోజు అందరం మాట్లాడుకుంటున్న నదుల అనుసంధానం గురించి, దేశంలో మొదటి సారిగా ప్రతిపాదించిన వ్యక్తి కె.ఎల్.రావు అని అన్నారు. అందుకే ఆయన మనకు ఒక స్ఫూర్తి అని మంత్రి నిమ్మల తెలిపారు. దేశంలో కరువు కాటకాలు పోవాలంటే నదుల అనుసంధానం ఒక్కటే మార్గమని, గంగా, మహానది, గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి, వంటి నదుల అనుసంధానంతోనే సాధ్యమౌతుందని ప్రగాఢంగా నమ్మిని వ్యక్తి కె.ఎల్ రావు అని అన్నారు.కె.ఎల్ రావు స్ఫూర్తిని నాడు వాజ్‌పేయ్, నేడు ప్రధాని మోధీ అందిపుచ్చుకున్నారని, ముఖ్యంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పట్టి సీమ నిర్మాణం ద్వారా గోదావరి నుండి కృష్ణాకు గోదావరి జలాలను తరలించి నదుల అనుసంధాన కార్యక్రమానికి భీజం వేశారని తెలిపారు. నాడు 1300 కోట్లతో పట్టిసీమ నిర్మిస్తే, 5ఏళ్ళలోనే 50వేల కోట్ల ఆదాయం సృష్టించిందని స్పష్టం చేశారు. భవిష్యత్ లో కూడా కె.ఎల్ రావు గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేలా, నదుల అనుసంధానం ద్వారా రాష్టాన్ని సుభిక్షం చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్, జలవనరుల శాఖ సలహాదారులు వెంకటేశ్వరరావు, ఈఎన్సీలు నరసింహమూర్తి, వరప్రసాద్, సిఈలు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అధిక జేష్ఠ్యం..ఆరంభం

- శుభకార్యాలకు అనువు కాదు

తిరుపతి,మే18 ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ఆరంభమయ్యింది. అధిక మాసం అంటే అనే సందేహాలు వస్తుంటాయి. ఒకే సంవత్సరంలో ఒకే పేరున్న మాసం రెండు సార్లు వస్తే మొదటిదాన్ని అధికం అని, రెండవదాన్ని నిజమాసమని, శుద్ధం అని అంటారు. హిందూ పంచాంగం చంద్రుడి గమనాన్ని అనుసరిస్తుంది, అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ సూర్యుని ఆధారంగా ఉంటుంది. చాంద్రమాన సంవత్సరం

సుమారు 354 రోజులు ఉండగా, సౌర సంవత్సరం 365 రోజులు ఉంటుంది. ఈ రెండు మధ్య వచ్చే వ్యత్యాసం వల్ల ప్రతి సంవత్సరం 10,11 రోజుల తేడా ఏర్పడుతుంది. ఈ తేడా ఒక నెలకు చేరినప్పుడు, సుమారు మూడు సంవత్సరాలకు ఒకసారి అదనపు నెలను జోడిస్తారు. దానినే అధిక మాసం అంటారు. ఇది కాలమానం సమతుల్యతను కాపాడడంలో సహాయపడుతుంది. మతపరంగా ఇది ఆధ్యాత్మిక సాధనకు అత్యుత్తమ సమయంగా భావించబడుతుంది. ఈ ఏడాది మే 17, ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అయ్యింది. 'అసంక్రాంతి మాసో అధికమాసః' అని సనాతన ధర్మశాస్త్రంలో వివరించి ఉంది. అంటే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రయాణించడాన్ని సంక్రమణం లేదా సంక్రాతి అంటారు. ఏ మాసంలో అయితే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రవేశించడో ఆ మాసాన్ని అధిక మాసమని అంటారు. పురాణ కథల ప్రకారం, ఈ అదనపు మాసాన్ని మొదట మల మాసం అని పిలిచేవారు. దానిని శుభకార్యాలకు అనుకూలంగా భావించలేదు. ఏ దేవుడు కూడా దీనికి అధిపతిగా ఉండటానికి ముందుకు రాలేదు. అప్పుడు శ్రీమహావిష్ణువు.. తన పేరు అయిన 'పురుషోత్తమ'ను దీనికి ఇచ్చాడు. అప్పటి నుండి ఇది 'పురుషోత్తమ మాసం'గా ప్రసిద్ధి చెందింది. ఈ మాసంలో విష్ణువును ఆరాధిస్తే అనేక రెట్లు పుణ్యఫలాలు లభిస్తాయని విశ్వాసం. చైత్రం నుండి ఆశ్వయుజ మాసం (మార్చి-అక్టోబర్) మధ్య కాలంలో ఏ నెలలో సూర్య సంక్రమణం (సూర్యుడు కొత్త రాశిలోకి ప్రవేశించడం) జరగదో, ఆ నెల అధిక మాసంగా పరిగణించబడుతుంది...మళ్ళీ 2029 సాధారణ నామ సంవత్సరంలో చైత్ర మాసము అధిక మాసం వస్తుంది..

## ఇంధన పొదుపు అందిరి బాధ్యత

- సైకిల్‌పై గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

విజయవాడ,మే18 పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కోరారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు సీఎం చంద్రబాబు సూచనలతో తమ వాహనాలను పక్కన పెట్టి, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గిస్తూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి తోడ్పాటునందించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే సైకిల్‌పై పర్యటించారు. కార్యకర్తలు, అనుచరులతో కలిసి నాగేశ్వరరావుపేట నుంచి ఎండపల్లి, అక్కడి నుంచి చిన్నపాండ్రాక, అనంతరం పాండ్రాక నుంచి నారాయణపురం వరకు సుమారు 50 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తూ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. నాయకులు ఆదర్శంగా నిలిస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్నారు. సామాన్య ప్రజలు కూడా సాధ్యమైనంత వరకు సమీప ప్రయాణాలకు సైకిల్ లేదా నడకను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాల నేపథ్యంలో విదేశీ దిగుమతులపై ఆధారపడటం తగ్గిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని చెప్పారు. ఆయన వెంట అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారు.

## భూ తగదాలతో అక్కను హత్య చేసిన తమ్ముడు

సర్యాపేట,మే18 భూ తగాదాల కారణంగా తమ్ముడు తన అక్కపై కత్తితో దాడిచేసి హత్య చేశాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) పోలీస్ స్టేషన్ పరిధి తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సురిగి సైదులుకు, అతడి సోదరి అంజమ్మకు మధ్య భూమి కోసం గొడవలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించి గతంలో ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇరువర్గాలను బైండోవర్ చేసి పోలీసులు హెచ్చరించారు. ఈ క్రమంలో ఆమెను అడ్డు తప్పిస్తే త్వరగా భూమిని సొంతం చేసుకోవచ్చని సైదులు భావించాడు. పనికి వెళ్తున్న అంజమ్మపై విచక్షణారహితంగా కత్తితో దాడి చేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చెపాక్‌లో ఇషాన్ వీరంగం..

## ప్లే ఆఫ్స్‌లో సన్‌రైజర్స్, గుజరాత్..!



ప్లే ఆఫ్స్‌లో రేసులో సన్‌రైజర్స్ హైదరాబాద్ ముంద డుగు వేసింది. కీలక మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్(జూఖ)పై విజయంతో ఐదుసార్లు ఛాంపియన్ ఆశలపై కమిన్స్ సేన నీళ్లు చల్లింది. సీఎస్కే నిర్దేశించిన 181 ఛేదనలో ఇషాన్ కిషన్(70), క్లాసెన్(47) అర్ధశతక భాగస్వామ్యంతో గెలుపు వైపు నడిపారు. క్లాసెన్ ఔటైనా.. ఇషాన్ 4, 6 తో తేలిక చేయగా సలీల్ అరోరా(10 నాటౌట్), స్మరన్(5 నాటౌట్) ముగించారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టు గుజరాత్ టైటాన్స్ సైతం నాకౌట్‌కు అర్హత సాధించింది.

పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్ బెర్తుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ మరింత చేరువైంది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను తక్కువకే కట్టడి చేసిన ఆరెంజ్ ఆర్మీ.. లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. ఓపెనర్లు విఫలమైనా.. మాజీ కెప్టెన్ ఇషాన్ కిషన్(70), క్లాసెన్(47) ఖతర్నాక్ ఆటతో చెన్నై నాకౌట్ ఆశలను ఆవిరి చేశారు. సొంతగడ్డపై ఆఖరి మ్యాచ్ కావడంతో విజయంకోసం సీఎస్కే గట్టిగానే పోరాడింది.

### ఇషాన్, క్లాసెన్ నిలబడగా..

ప్రత్యర్థిని180కే కట్టడి చేసిన సన్‌రైజర్స్ ఆరంభంలోనే ట్రావిస్ హెడ్(6) వికెట్ కోల్పోయింది. ఇంప్యాక్ట్ సబ్గా వచ్చిన హెడ్ ముకేశ్ ఓవర్లో అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం అభిషేక్ శర్మ(26), ఇషాన్ కిషన్(70)లు రిస్క్ తీసుకోకుండా పవర్ ప్లేలో వికెట్ పడకుండా పరుగులు సాధించారు. కానీ, అకీల్ హొసేన్ పక్కా ప్లాన్‌తో అభిషేక్‌ను బోల్తా కొట్టించాడు. హోసేన్, నూర్ అహ్మద్ స్పిన్ దయాన్ని సమర్థంగా ఎదుర్కొన్న హెన్రిచ్ క్లాసెన్(47) ఇచ్చిన సులువైన క్యాచ్‌ను స్పెన్సర్ వదిలేశాడు. 18 పరుగుల వద్ద బతికిపోయిన ఈ చిచ్చరపిడుదు వెంటనే 6, 4 తో రన్‌రేటును తగ్గించాడు. ఆచితూచి ఆడుతూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీలు బాదిన ఈ జంట అర్ధ శతక భాగస్వామ్యంతో చెన్నై ని భయపెట్టింది.

నూర్ ఓవర్లో క్లాసెన్‌ను శాంసన్ రెప్పపాటులో స్టంపౌట్ చేసి ఆశలు రేపాడు. అప్పటికి సన్‌రైజర్స్ విజయానికి 33 బంతుల్లో 50 రన్స్ కావాలి. నితీశ్ రెడ్డి(11) ఔటైనా ఇషాన్ తగ్గలేదు. ముకుల్ ఓవర్లో అతడి స్ట్రెయిట్ బౌండరీ, లెగ్ సైడ్ సిక్సర్‌తో సమీకరణం 12 బంతుల్లో 13గా మారింది. ఇషాన్ వెనుదిరిగినా.. సలీల్ అరోరా(10 నాటౌట్), స్మరన్(5 నాటౌట్) లాంఛనం ముగించగా.. సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. దాంతో, సొంత మైదానంలో విజయంతో ప్లే ఆఫ్స్ పోటీలో నిలవాలనుకున్న చెన్నై నిరాశలో కూరుకుపోయింది.

### బ్రెవిస్ మెరుపులతో..

చావోరేవో పోరులో దంచేయాలనుకున్న సీఎస్కేను కమిన్స్(3-28) దెబ్బతీశాడు. నిప్పులు చెరుగుతూ సీఎస్కే టాపార్డర్‌ను ప్యాటీ కూల్చగా.. మిడిలార్డర్‌ను షకీబ్ హుస్సేన్(2-34), ఇషాన్ ఇబ్బంది పెట్టాడు. మిడిల్ ఓవర్లలో డెవాల్డ్ బ్రెవిస్(44), కార్తిక్ శర్మ(32)లు రాణించగా.. శివం దూబే(26) మెరుపులతో చెన్నై 181 పరుగులు చేసింది.

## ధోని ఫ్యాన్స్‌కు మరోసారి నిరాశ

ఐపీఎల్ 2026లో భాగంగా మరో హై వోల్టేజ్ మ్యాచ్ జరుగు తోంది. చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబా ద్‌తో సీఎస్కే తలపడుతోంది. ఇక టాస్ గెలిచిన చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే సీఎస్కే అభిమానులకు ఈసారి కూడా నిరాశే మిగిలింది. ఎంఎస్ ధోనీ ఈ మ్యాచ్‌లో ఆడటం లేదని కెప్టెన్ రుతురాజ్ స్పష్టం చేశాడు. ధోనీ పూర్తి ఫిట్‌నెస్‌తో లేకపోవడం వల్లే ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడని రుతురాజ్ తెలిపాడు. ఈ రోజు తాము గెలుస్తామని, తదుపరి మ్యాచ్‌కు ధోనీ కోలుకుని తిరిగి జట్టులోకి వస్తాడని ఆశిస్తున్నట్లు కెప్టెన్ పేర్కొన్నాడు.ఈ క్రమంలో ధోనీ టీ20 రిటైర్మెంట్‌కు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. అయితే చెన్నై చేపాక్ వేదికగా జరగనున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్?లో బరిలోకి దిగి సొంత అభిమానుల ముందు ధోనీ ఐపీఎల్?కు రిటైర్మెంట్ ఇచ్చేస్తాడని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ధోనీ మాట్లాడిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. అందులో ధోనీ 'చెన్నైలోనే నా ఆఖరి టీ20 మ్యాచ్ ఉంటుంది' అని అన్నాడు. దీంతో అది నిజం కానుందని అంటున్నారు. 'పక్కా ప్లానింగ్?తోనే నా క్రికెట్ కెరీర్?ను ఉంటుంది. ఇంటర్నేషనల్ లెవెల్?లో నా చివరి మ్యాచ్ రాంచీలో ఆడాను. అలాగే ఆఖరి టీ20 మ్యాచ్?ను చెన్నైలోనే ఆడతాను కావొచ్చు. అది ఇప్పుడేనా లేదా ఐదేళ్ల తర్వాతనా? అనేది చెప్పలేను!'అని ధోనీ 2021లో సీఎస్కే ఫ్రాంచైజీ నిర్వహించిన ఈవెంట్?లో అన్నాడు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతుంది.ఇదిలా ఉండగా, ధోనీకి సంబంధించిన ఒక కొత్త వీడియో సైతం నెట్టింట వైరల్?గా మారింది. అందులో ధోనీ ఎన్?ఎస్?జీ కమాండర్స్?తో మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. ఫుడ్ ప్లేట్ చేతిలో పట్టుకొని ఉన్న ధోనీ అందులో 'నేను ఫిట్?గా కనిపిస్తున్నానా?' అని ఎన్?ఎస్?జీ కమాండర్?ను నవ్వుతూ అడుగుతాడు. దీంతో తాను ఫిట్?గానే ఉన్నానని ఇలా ఫ్యాన్స్?కు చెప్పాడని, రిటైర్మెంట్?లాంటివి ఏమీ లేవని హింట్ ఇచ్చాడంటూ ఫ్యాన్స్? వాదిస్తున్నారు. ? అయితే సన్?రైజర్స్?తో సోమవారం చెన్నై వేదికగానే మ్యాచ్ ఉంది. ఈ సీజన్?లో సీఎస్కేకు ఇదే హోం గ్రౌండ్?లో లాస్ట్ మ్యాచ్. దీంతో ధోనీ గతంలో చెప్పిన రిటైర్మెంట్ టైమ్ ఇప్పుడే వచ్చేసిందా? అంటే నెటిజన్లు ఔను అనే అంటున్నారు. ప్రస్తుతం 44ఏళ్లు ఉన్న ధోనీ వచ్చే సీజన్?దాకా ఫిట్?నెస్ కాపాడుకోగలడా? అనేది కచ్చితంగా చెప్పలేం. ఇక ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి కూడా సడెన్?గా వీడ్కోలు చెప్పి అందర్నీ షాక్?కు గురి చేసిన తలా ఇప్పుడు ఐపీఎల్ నుంచి కూడా తప్పుకొని మరోసారి అభిమానులకు షాక్ ఇస్తాడా? అనేది వేచి చూడాలి!

# పెద్దికి సెన్సార్ క్లియరెన్స్

### 3గంటల రన్ టైమ్ అంటూ ప్రచారం

రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది విడుదలకు సిద్ధమవుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై నిర్మాత వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదల దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి అధికారిక క్లియరెన్స్ లభించినట్లు సమాచారం. దీంతో పాటు ఈ సినిమాకు సంబంధించిన రన్‌టైమ్, సెన్సార్ టాక్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా ప్రస్తుతం కమర్షియల్ చిత్రాలు రెండున్నర గంటల లోపే ఉండేలా దర్శకులు ప్లాన్ చేస్తున్నారు. అయితే 'పెద్ది' విషయంలో దర్శకుడు



బుచ్చిబాబు కథపై పూర్తి నమ్మకంతో భారీ నిడివిని ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం దాదాపు 3 గంటల 9




నిమిషాల (189 నిమిషాలు) రన్‌టైమ్‌తో సెన్సార్ పూర్తి చేసుకుందని సమాచారం. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లో ఇంతటి సుదీర్ఘ నిడివితో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలోని భావోద్వేగాలు, యాక్షన్ ఎలిమెంట్స్, కథలోని తీవ్రత ప్రేక్షకులను మొత్తం ప్రయాణంలో కట్టిపడేస్తాయని చిత్ర బృందం ధీమాగా ఉంది. ఎక్కడా కథ నెమ్మదించకుండా స్క్రీన్‌ప్లేను బుచ్చిబాబు ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం 1980ల కాలం నాటి గ్రామీణ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే జీవన విధానం, క్రీడా సంస్కృతి, మనుషుల మధ్య ఉన్న భావోద్వేగాలు, పంతాలు, పట్టింపులను కథలో ప్రధానాంశాలుగా తీసుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో రామ్ చరణ్ పూర్తిగా కొత్త రస్టిక్ లుక్‌లో కనిపించనున్నారు. పాత్ర కోసం ఆయన తన శరీరాకృతిని కూడా ప్రత్యేకంగా మార్చుకున్నట్లు ఇప్పటికే విడుదలైన పోస్టర్లు స్పష్టం చేశాయి. ఈ లుక్‌కు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సెన్సార్ బృందం నుంచి కూడా సినిమాకు మంచి స్పందన వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, బుచ్చిబాబు మేకింగ్, సినిమాలోని ఎమోషనల్ కంటెంట్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని టాక్ వినిపిస్తోంది. కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా కథలోని భావోద్వేగాలు ప్రేక్షకులను కదిలించే స్థాయిలో ఉంటాయని కూడా సమాచారం.

## కాఫీకప్పులో తుఫాన్

### కురుప్పులో విజయ్ అంటూ..ప్రచారం



సూర్య, త్రిష ప్రధాన పాత్రల్లో ఆర్‌జే బాలాజీ తెరకెక్కించిన చిత్రం 'కరుప్పు' తెలుగులో వీరభద్రుడుగా తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఆదరణ సొంతం చేసుకుంటోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ మూవీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వైరల్ అవుతోంది. ఇందులో విజయ్ నటించారంటూ ఓ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన సూపర్ హిట్ మూవీ 'లియో' చిత్రానికి సంబంధించిన రిఫరెన్స్ ఉన్నట్లు నెటిజన్లు గుర్తిస్తున్నారు. 'కరుప్పు'లో వచ్చే ఒక సన్నివేశంలో ఎవరో కాఫీ పెడుతున్నట్లు చూపిస్తారు. అయితే ఆ కాఫీ పెడుతున్న వ్యక్తి మరెవరో కాదు.. 'లియో' సినిమాలోని పార్థిబన్ (విజయ్) క్యారెక్టరేనని ఊహించుకుంటున్నారు. పైగా ఈ సన్నివేశానికి ముందు కాఫీ షాప్‌లో సర్వర్.. 'నీకు స్పెషల్ లియో కాఫీ తెస్తాను' అనడం.. అక్కడ కాఫీ పెడుతోన్న వ్యక్తిని వెనక నుంచి మాత్రమే చూపించడంతో అందరూ విజయ్ అతిథి పాత్రలో నటించారా! అని మాట్లాడుకుంటున్నారు. ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. కాఫీ షాప్ సన్నివేశంలో కనిపించిన శాండీ, జననీ ఇద్దరూ విజయ్ 'లియో'లోనూ కాఫీషాప్ సీన్‌లో నటించారు. ఈ సన్నివేశంపై నెటిజన్లు ఆసక్తికర కామెంట్స్ పెడుతున్నారు. 'ఈ సీన్ వచ్చినప్పుడు థియేటర్ అరుపులతో దద్దరిల్లింది' అని ఒకరు అనగా.. కరుప్పు' సినిమాలో ఆ కాఫీ కప్పు, ఆ మేకింగ్ స్టైల్ చూస్తుంటే కచ్చితంగా అది 'లియో' సినిమాలోని పార్థిబన్ కేఫ్ రిఫరెన్సే. ఆర్జే బాలాజీ నిజంగానే గట్టి ప్లాన్ చేశారు అని మరో నెటిజన్ కామెంట్ పెట్టారు.

## డేటింగ్‌లో శ్రీలీల, తిలక్‌వర్మ

### రూమర్స్‌ను ఖండించిన తల్లి స్వర్ణలత




నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలు జోరందుకు న్నాయి. దీంతో శ్రీలీల తల్లి స్వర్ణలత వాటిని ఖండిస్తూ శ్రీలీల పెళ్లికి



ఇంకా సమయం ఉందని చెప్పారు. సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం. ఇలాంటి కథలు ఎలా పుట్టుకొస్తాయో తెలియట్లేదు. ఈ వార్తలలో అణువంత కూడా నిజం లేదు. శ్రీలీల ప్రస్తుతం తన చదువు, యాక్టింగ్‌లో బిజీగా ఉంది. ఏ మాత్రం విరామం దొరికినా నీట్-పీజీ ఎగ్జామ్‌కు ప్రిపేర్ అవుతోంది. ఇలాంటి వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించడానికి ఆమెకు మరో ఐదారు సంవత్సరాల సమయం ఉందని స్పష్టతనిచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల-తిలక్ ఇద్దరూ తిరుమలను సందర్శించడం, వాంఖడే టీ20 మ్యాచ్‌లో నటి సందడి చేయడం.. ఇవి రెండూ ఉద్దేశపూర్వకంగా జరగలేదని ఆమె అన్నారు. వాటి ఆధారంగా కథలు అల్లుకుపోవద్దని కోరారు. గతంలో కూడా శ్రీలీలపై ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు స్వర్ణలత ఖండించారు. బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో కథనాలు రాగా వాటిని ఖండించారు. కార్తిక్ ఆర్యన్ తల్లి, నేనూ ఇద్దరం గైనకాలజిస్టులం. మా వైద్య నేపథ్యం కారణంగా వృత్తిపరంగా కలుసుకుంటాము. దురదృష్టవ శాత్తూ.. అందరూ శ్రీలీల, కార్తిక్‌లకు రిలేషన్ ఉందని రాయడం మొదలుపెట్టారని ఖండించారు.

## అట్లీ-ప్రియ దంపతులకు కూతురు

### మియాగా నామకరణం చేసినట్లు వెల్లడి

తమిళ దర్శకుడు అట్లీ కుటుంబంలో ఇటీవల ఆనందం రెట్టింపైంది. స్టార్ దర్శకుడు అట్లీ, ఆయన భార్య ప్రియ దంపతులకు ఇటీవల పండంటి ఆడబిడ్డ జన్మించింది. ఇప్పుడు తమ చిన్నారి కుమార్తెకు పెట్టిన ప్రత్యేకమైన పేరు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. గత ఏప్రిల్‌లో జన్మించిన తమ కుమార్తెకు అట్లీ దంపతులు 'మియా' అనే ప్రత్యేకమైన పేరును ఖరారు చేశారు. పాప పుట్టిన దాదాపు నెల రోజుల తర్వాత, ఆదివారం సోషల్ మీడియా ద్వారా ఈ పేరును అధికారికంగా వెల్లడించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609